RNI NO. TELTEL/2014/61071
జన తెలంగాణ
తెలుగు దిన పత్రిక
విలేకరులు కావలెను
PRESS
రెండు తెలుగు రాష్ట్రాల్లో
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో
అనుభవం ఉన్న వారు
నియోజకవర్గ, జిల్లా విలేకరులు కావలెను
స్థానిక వార్తల సేకరణ
ఫోటోలు, వీడియోలు సేకరించగల వారు
రచనా నైపుణ్యం కలిగి ఉండాలి
ప్రజలతో మమేకం కాలిగిన వారు అధిక ప్రాధాన్యం
ఆసక్తగల వారు వెంటనే సంప్రదించండి
మిగితా వివరాల కోసం
9391832673

RNI NO. TELTEL/2014/61071

జన తెలంగాణ

తెలుగు దిన పత్రిక

PUBLISHED PROM:HYDARABAD,KARIMNAGAR,KAMMAM,V IZAYAWADA,KADAPA,THIRUPATHI

సంపుటి : 14 సంచిక :185 | బుధవారం అక్టోబర్ 28, 2026 | ఎడిటర్ - ఆర్. చైతన్య | పేజీలు 8 | వెల-5

మొన్న బ్రేకింగ్ బ్యాడ్.. ఇప్పుడు ప్రిజన్ బ్రేక్:



మిగతాది 2లో

ఫ్లాట్‌గా ముగిసిన మార్కెట్ సూచీలు

దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు ఫ్లాట్‌గా ముగిశాయి .



మిగతాది 2లో

షేక్ ఆడించిన అభిషేక్ శర్మ.. టీమ్ ఇండియా రికార్డుల సునామీ

న్యూజిలాండ్‌తో జరిగిన మూడో టీ20లో భారత్ రికార్డుల సునామీ సృష్టించి ఘన విజయం సాధించింది. 199 పరుగుల భారీ లక్ష్యాన్ని చేదించేందుకు బరిలోకి దిగిన టీమ్ ఇండియా బ్యాటర్లు ఎక్కడా కివీస్ బౌలర్లకు ఛాన్స్ ఇవ్వలేదు. ఈ క్రమంలో మన జట్టు చాలా రికార్డులు బద్దలుకొట్టింది. మన ఆటగాళ్లు అరుదైన ఘనతలూ అందుకున్నారు. అవేంటో చూద్దాం.



మిగతాది 2లో

ప్రాణ, ఆస్తి నష్టాన్ని

వీలైనంతగా తగ్గించడమే లక్ష్యం: చంద్రబాబు

అమరావతి: అర్నబ్ తుపాను ముప్పును ఎదుర్కొనేందుకు భారీ స్థాయిలో ముందస్తు చర్యలు చేపట్టామని, ప్రాణ, ఆస్తి నష్టాన్ని వీలైనంతగా తగ్గించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. మత్స్యకారులకు చెందిన 30 వేలకుపైగా బోట్లను సముద్రం నుంచి వెనక్కి రప్పించామని, గోపాల్‌పూర్‌లో ఏపీకి చెందిన 93 బోట్లు, వాటి సిబ్బంది సురక్షితంగా ఉన్నారని తెలిపారు. వైద్య సేవల కోసం 1,316 అంబులెన్సులను సిద్ధం చేయడంతోపాటు, 5వేల మంది గర్భిణులను సమీపంలోని ఆరోగ్య కేంద్రాలు, ఆస్పత్రులకు తరలించినట్లు వెల్లడించారు. విద్యుత్ అంతరాయాలను వెంటనే పునరుద్ధరించేందుకు 8,400 మంది సిబ్బందిని సిద్ధం చేశామని, తుపాను ప్రభావంతో 15 వేల వరకు విద్యుత్ స్తంభాలు పడిపోయే అవకాశం ఉందని అంచనా వేసి ఏర్పాట్లు చేస్తున్నామని వివరించారు.

హుద్‌హుద్‌తో పోలిస్తే ఈ తుపాను తీవ్రత తక్కువే.. నాగావళి, వంశధార నదులకు వరద వచ్చే అవకాశం ఉన్నందున అప్రమత్తంగా ఉన్నామని, వాగులు, వంకల్లో నీటి ప్రవాహాలను అంచనా వేస్తూ చెరువులకు గండ్లు పడితే వెంటనే పునరుద్ధరించేలా చర్యలు చేపట్టామని చెప్పారు. ముంపు గ్రామాలకు ఆహారం, ఔషధాలు అందించేందుకు డ్రోన్లను వినియోగిస్తున్నామని, తాగునీటి సరఫరాకు ట్యాంకర్లు, జనరేటర్లను సిద్ధం చేశామని తెలిపారు. సుమారు 7.16 లక్షల హెక్టార్లలో వ్యవసాయ పంటలు, 16 లక్షల హెక్టార్లలో ఉద్యాన పంటలు దెబ్బతినే అవకాశం ఉందని అంచనా వేస్తున్నట్లు చెప్పారు. తీరప్రాంత గ్రామాల ప్రజలు తుపాను షెల్టర్లకు వెళ్లాలని, నీటి ప్రవాహాల వైపు వెళ్లకుండా అప్రమత్తంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు. ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్‌తోపాటు నౌకాదళం, కోస్టుగార్డులను అప్రమత్తం చేశామని, హుద్‌హుద్‌తో పోలిస్తే ఈ తుపాను తీవ్రత తక్కువగా ఉండొచ్చని ప్రాథమికంగా అంచనా వేస్తున్నట్లు చంద్రబాబు తెలిపారు.



'అర్నబ్' ఎఫెక్ట్.. గోదావరి, గరీబ్‌రథ్ సహా పలు ప్రధాన రైళ్లు రద్దు

హైదరాబాద్: అర్నబ్ తుపాను నేపథ్యంలో పలు ప్రధాన రైళ్లను దక్షిణ మధ్య రైల్వే రద్దు చేసింది. ఇవాళ (అక్టోబర్ 27) హైదరాబాద్, సికింద్రాబాద్, లింగంపల్లి నుంచి బయల్దేరే గోదావరి, ఫలక్‌నుమా, గరీబ్‌రథ్, విశాఖ, నర్సాపూర్ ఎక్స్‌ప్రెస్ సహా పలు రైళ్లను రద్దు చేసినట్లు దక్షిణ మధ్య రైల్వే సీపీఆర్వో ఓ ప్రకటనలో తెలిపారు. నాగర్‌సోల్-నర్సాపూర్ ఎక్స్‌ప్రెస్‌ను పాక్షికంగా రద్దు చేసినట్లు పేర్కొన్నారు. 28న శ్రీకాకుళం రోడ్డు నుంచి చర్లపల్లికి వచ్చే రైలును కూడా రద్దు చేసినట్లు సీపీఆర్వో తెలిపారు.



ముంచుకొస్తున్న 'అర్నబ్' ముప్పు.. గంటకు 20 కి.మీ వేగంతో తీరం వైపు..

అమరావతి: పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర తుపాను 'అర్నబ్' ముప్పు ముంచుకొస్తోంది. గత 6 గంటలుగా గంటకు 20 కి.మీ వేగంతో పశ్చిమ వాయవ్య దిశగా ముందుకు కదులుతోందని వాతావరణశాఖ తెలిపింది.

తుపాను ప్రస్తుతం విశాఖకు ఆగ్నేయంగా 220 కి.మీ, కాకినాడకు 240 కి.మీ, మచిలీపట్నానికి 340 కి.మీ, బాపట్లకు 410 కి.మీ, ఒడిశాలోని గోపాల్‌పూర్‌కు 370 కి.మీ దూరంలో కేంద్రీకృతమై ఉందని వెల్లడించింది. బుధవారం ఉదయం బాపట్ల-విశాఖపట్నం మధ్య తీరం దాటే అవకాశముందని తెలిపింది. ముఖ్యంగా యానాం వద్ద తీరం దాటే సూచనలు ఉన్నాయని పేర్కొంది. అత్యంత తీవ్ర తుపానుగా మారి గంటకు 125-135 కి.మీ వేగంతో గరిష్ఠంగా 150 కి.మీ వేగంతో ఈదురు గాలులు వీచే అవకాశముందని వాతావరణశాఖ తెలిపింది.



క్షేత్రస్థాయి ఒత్తిళ్లను అధిగమించి 'స్థానిక' సీట్ల సర్దుబాటు: పవన్

- రాష్ట్ర ప్రయోజనాలే లక్ష్యంగా కూటమి కొనసాగింపు.
- 2024 ప్రజాతీర్పు, కూటమి ధర్మానికి ప్రాధాన్యం.
- రెండున్నరేళ్లలో రూ.1.5 లక్షల కోట్ల అభివృద్ధి పనులు.
- స్థానిక సంస్థల బలోపేతంతోనే గ్రామ స్వరాజ్యం.
- సీట్ల సర్దుబాటుకు చంద్రబాబు కృషి: పీవీఎన్ మాధవ్



2లో

అమరావతి: కూటమి ఐక్యత కోసం మూడు పార్టీల్లోనూ క్షేత్రస్థాయి ఒత్తిళ్లను అధిగమించి స్థానిక ఎన్నికల సీట్ల సర్దుబాటు చేసుకున్నామని జనసేన అధినేత, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ అన్నారు. 2024 ఎన్నికల్లో ప్రజలు కూటమికి ఇచ్చిన తీర్పు, కూటమి ధర్మాన్ని దృష్టిలో ఉంచుకునే సీట్ల సర్దుబాటు జరిగిందని చెప్పారు. సీఎం చంద్రబాబు, భాజపా రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్‌తో కలిసి నిర్వహించిన మీడియా సమావేశంలో పవన్ మాట్లాడారు.

పనితీరులో మార్పు రాకపోతే కఠినచర్యలు



2లో

- భూ సమస్యల పరిష్కారంలో జాప్యాన్ని సహించేది లేదు
- భూ సర్వేను పకడ్బందీగా నిర్వహించాలి
- క్షేత్రస్థాయిలో సర్వేను పరిశీలించి రైతులకు భూమి విస్తీర్ణంపై స్పష్టత ఇవ్వాలి
- రైతులను ఇబ్బందులకు గురిచేస్తే సహించబోం
- పెండింగ్ దరఖాస్తులను తక్షణమే పరిష్కరించాలి
- పేదల సొంతింటి కల సాకారం చేయడమే ప్రభుత్వ లక్ష్యం
- రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

తుపాను తగ్గేవరకు పునరావాస కేంద్రాల్లోనే ఉండాలి



2లో

తెలంగాణలో మళ్లీ అధికారంలోకి వచ్చేది కాంగ్రెస్ పార్టీనే



2లో

RN NO. TELTEL/2014/61071
జన తెలంగాణ
తెలుగు దిన పత్రిక
బుధవారం అక్టోబర్ 28, 2026

సంపాదకీయం

భావాల తుఫాను ఇప్పుడే వచ్చిందా?

పాశ్చాత్య దేశాల నుంచి ఒక తుఫాను వచ్చింది. అది అన్నిరకాల వ్యవస్థలనూ, మర్యాదలనూ, శుభప్రదమైన విలువలనూ, సంస్కృతినీ, సంస్కారాలనూ వ్యతిరేకిస్తోంది.దేశ గౌరవానికీ, ప్రతిష్ఠకూ భంగం కలిగించే శక్తులూ, సమాజాన్ని విభజించే వ్యక్తులూ, మన సంస్కృతిపై ద్వేషం చూపించే మనస్తత్వం కలిగిన వాళ్లు.. దేశానికి శత్రువులు.

ప్రధాని మోదీ

దసరా పండుగ సందర్భంగా భగవత్, మోదీ చేసిన ఈ వ్యాఖ్యలు చాలా తీవ్రమైనవి. పదునైనవి. మరో కోణం నుంచి చూస్తే మన సంస్కృతిలోని మంచిచెడుల వివేచనకు ఒక సందర్భాన్ని సమకూర్చేవిగానూ భావించొచ్చు!

ఇస్లాం, క్రైస్తవాలను దేశ సాంస్కృతిక ఐక్యతకు నిరోధకాలుగా భావించటం మనకు కొత్తకాదు. 125 ఏళ్లకు పైగా ఆ రెండు మతాలకు వ్యతిరేకంగా ఎన్నో రూపాల్లో విమర్శలూ వ్యాఖ్యలూ వినపడుతూనే ఉన్నాయి. ఆ మతాలను తీవ్రంగా వ్యతిరేకించటానికే కొన్ని సంస్థలు పుట్టుకొచ్చాయి. వాటికి వ్యతిరేకంగా ప్రజలను సమీకరించటానికి రాజకీయపార్టీలూ అవతరించాయి. మన సాంస్కృతిక జీవితాన్ని ఏ రకంగానూ ప్రభావితం చేయలేని స్థాయికి ఆ మతాలను తీసుకెళ్లాలన్న లక్ష్యం దిశగానూ పనిచేశాయి. 1990ల తర్వాత వాటి కార్యాచరణలో అనూహ్యంగా వేగం పెరిగింది. రాజకీయాలన్నీ దాని చుట్టూనే తిరిగాయి. ఇంకా తిరుగుతూనే ఉన్నాయి. హిందూత్వ అనేది మతం కాదనీ, అదొక జీవన విధానమనీ సుప్రీంకోర్టు సైతం వ్యాఖ్యానించటంతో ఆ రాజకీయాలకు బాగా ఊపూ వచ్చింది. మన జాతీయ ఐక్యత సురక్షితంగా ఉండాలంటే హిందూత్వను అందరూ ఆమోదించాలనీ, దాన్ని వ్యతిరేకిస్తున్న వాళ్లను అనుమానంతో చూడాల్సిందేనన్న దృక్పథానికి గత మూడున్నర దశాబ్దాల కాలంలో గణనీయంగా బలం పెరిగింది. భారత్‌లో ఉన్న వాళ్లందరూ మాతృభూమిని పుణ్యభూమిగా చూడాలనీ, దేశభక్తికి అదే కొలమానమనీ చెప్పటం కొంతకాలంగా మామూలైపోయింది. దేశ సరిహద్దుల అవతల పుణ్యభూములనూ, పవిత్రస్థలాలనూ (మక్కా, జెరూసలెం) చూసే వ్యక్తుల విధేయతను శంకించాల్సిన అవసరం ఉందన్న ప్రచారం కూడా చాలా దశాబ్దాలుగా సాగుతూనే ఉంది. ఇప్పుడు దానికి మించిన పరిణామాలు జరుగుతున్నాయి. కాక్రోచ్ పార్టీ పేరుతో ఆందోళనలు సాగిస్తున్న యువతను కూడా ఇప్పుడు దేశ సంస్కృతికి వ్యతిరేకులుగా భావించటం మొదలవుతోంది. భగవత్, మోదీ విమర్శలను ఈ నేపథ్యం నుంచి చూస్తేనే వాటి సందర్భశుద్ధి ఏమిటో కొంతైనా అర్థమవుతుంది. భగవత్ అయితే ఫ్రాన్స్, అల్బేనియా, బంగ్లాదేశ్, నేపాల్‌లో జరిగిన పరిణామాలను కూడా తన ఉపన్యాసంలో ప్రస్తావించారు. ఆ పరిణామాల వెనుక విదేశీశక్తుల హస్తం ఉందనీ విమర్శించారు.

పాశ్చాత్య సంస్కృతి నుంచి మంచిని స్వీకరించి.. స్వేచ్ఛ, సౌభ్రాత్రం, సమానత్వం, లౌకికవాదం కావాలనీ, సమన్యాయపాలనను అమలుచేయాలనీ కోరుతున్న వాళ్లందరినీ విదేశీశక్తులుగా పరిగణిస్తే మనం మధ్యయుగాల నాటి ఆలోచనల్లోకి వెళ్లిపోతాం. అప్పుడు మన రాజ్యాంగం పునాదులనే ప్రశ్నించుకోవాల్సి వస్తుంది. చట్టం ముందు అందరూ సమానులేనన్న భావన.. మనం గతంలో అనుసరించిన సంప్రదాయక సామాజిక నీతిలో ఎప్పుడూ భాగం కాదు. ధర్మాన్ని కాపాడటం ముఖ్యకర్తవ్యంగా మన సంప్రదాయ రాజనీతి ఉండేది. ఆ నీతిలో ఒక నేరానికి అందరికీ ఒకే విధమైన శిక్షను ఊహించలేం. కులాన్ని బట్టి, వర్ణాలను బట్టి శిక్షలు ఉండేవి. మనుస్మృతితో పాటు ఇతర స్మృతుల్లో అవి చాలా స్పష్టంగానే ఉన్నాయి. వర్ణ ధర్మాన్నీ కుల కట్టుబాట్లనూ కాపాడటమే రాజుల ప్రథమ కర్తవ్యమని స్మృతులు బోధించాయి. ముస్లిం పాలకులకు వ్యతిరేకంగా కత్తియెత్తిన వీరులు కూడా హైందవమత సామాజిక నీతినీ, వ్యవస్థనూ పునరుద్ధరించటమే లక్ష్యంగా ప్రకటించుకున్నారు. అధికారం కోసం జరిగిన ఏ పోరాటంలోనైనా ఏదో ఒక నీతినీ, ధర్మాన్నీ పునరుద్ధరించటానికే అన్నట్లుగా ప్రకటనలూ ఉంటాయి. ఆ దిశగా ప్రజలను ప్రేరేపించటమూ ఉంటుంది. తన స్వార్థం కోసమే, తను అనుభవించటానికే అధికారాన్ని కోరుకుంటున్నట్లు ఏ రాజూ చెప్పడు. సామాజిక సమానత్వ భావనను మన భక్తికవుల్లో కొందరు గట్టిగానే ప్రచారం చేశారు. కానీ అది ప్రచారస్థాయిని దాటి స్థిరమైన రాజకీయ రూపం సంతరించుకుని, రాజ్యాంగనీతిలో, నడవడిలో ఎప్పుడూ ప్రధానభాగం కాలేదు.

ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా అసమ్మతిని తెలపటం.. దానికి మించి ప్రభుత్వాలను గద్దెదింపే స్థాయిలో ఆందోళనలు చేయటం ప్రజాస్వామ్యంలో అతి సహజం. రాజ్యాంగ పరిధిలో వాటిని చేయాలనటంలో తప్పేమీ లేదు. అలాగే హింసకు తావివ్వకుండా ఆందోళనలు చేయాలని కోరటంలో అనౌచిత్యమూ లేదు. ఆందోళనకారులందరినీ దేశ సంస్కృతిని విచ్ఛిన్నం చేసే వాళ్లుగా భావించటంలోనే ప్రమాదం ఉంది. పాశ్చాత్య భావాల స్ఫూర్తితో ఆందోళనలు చేపట్టడం ఏ రకంగానూ తప్పుకాదు. ఏ భావం ఎక్కడ పుట్టినా అది ఎక్కువ మందికి పనికొచ్చేదైతే పనిగట్టుకుని వ్యతిరేకించాల్సిన అవసరమే ఉండకూడదు. అంతదాకా ఎందుకు.. మన రాజ్యాంగమే పాశ్చాత్య భావాల స్ఫూర్తితో రూపొందింది. రాజ్యాంగసభలో ఎన్నో చర్చలు చేసి దాన్ని రూపొందించారు. మన సంప్రదాయ రాజనీతికీ, కులాల అంతస్తుల ప్రాతిపదికన ఏర్పడిన హెచ్చుతగ్గుల భావనలకు రాజ్యాంగంలో చోటు కల్పించకుండా చూడటానికే పెద్ద కసరత్తు జరిగింది. గోవధ నిషేధం, కుటీర పరిశ్రమలకు ప్రోత్సాహం వంటివి రాజ్యాంగంలో ఉన్నా వాటికి పెద్దపీట వేయలేదు. భారత రాజ్యాంగ రచనను నిశితంగా పరిశీలిస్తే మనం ఎరువు తెచ్చుకున్నవే ఎక్కువగా కనపడతాయి. 1935 నాటి గవర్నమెంట్ ఆఫ్ ఇండియా చట్టంలో నుంచి తీసుకున్నవే అందులో అధికంగా ఉన్నాయి. బ్రిటన్, అమెరికా, ఐర్లాండు, ఆస్ట్రేలియా, కెనడా, ఫ్రాన్సు, రష్యా, జర్మనీ, దక్షిణాఫ్రికా రాజ్యాంగాల నుంచి ఎన్నో తీసుకున్నాం. ఎరువు తెచ్చుకున్న వాటిని కొన్ని మార్పులతో మన రాజ్యాంగంలో పొందుపరచటాన్నీ అంబేడ్కర్ కూడా గట్టిగా సమర్థించారు. హిందూ మహాసభ లాంటి సంస్థలు రాజ్యాంగాన్ని అప్పుడే వ్యతిరేకించాయి. సంప్రదాయ మూలాల్లేని రాజ్యాంగమూ ఒక రాజ్యాంగమేనా అంటూ విమర్శలు కురిపించాయి. హిందూ సంస్కృతినీ, వారసత్వాన్నీ నిర్లక్ష్యం చేసిందనీ గర్హించాయి. అన్ని మతాలను సమానంగా చూసే లౌకిక విధానమూ వాటికి నచ్చలేదు. మనుస్మృతి లాంటి వాటిని పరిగణనలోకి తీసుకోకపోవటాన్నీ తిట్టిపోశాయి.

దేశ సంస్కృతిని విచ్ఛిన్నం చేయటానికి విదేశీ భావాలతో ప్రేరణపొంది అసమ్మతిని రాజేస్తున్నారని విమర్శించటం రాజకీయ అవసరంగానే ఉండొచ్చు. కానీ మన ప్రజాస్వామ్యానికి పునాదిగా ఉన్న మన రాజ్యాంగమే అలా ప్రేరణ పొందేలా చేస్తోంది. మన సంప్రదాయాల నుంచి మాత్రమే ప్రేరణ పొందాలని నిర్దేశిస్తే రాజ్యాంగానికి ఆత్మగా ఉన్న ప్రజాస్వామ్యం కనుమరుగవుతుంది. ప్రాథమిక హక్కులు కలిగించే భావనలు అంతర్ధానం అవుతాయి. పాశ్చాత్య భావాలకు అనుగుణంగా రాజ్యాంగ రూపకల్పన చేసినవాళ్లను విమర్శించాలనుకుంటే ఆనాటి ప్రధాన పాత్రధారులనే తప్పుపట్టాల్సి వస్తుంది. నెహ్రూతో పాటు సర్దార్‌పటేల్ కూడా ఆ యజ్ఞంలో ముందువరుసలోనే ఉంటారు. మన రాజ్యాంగ స్ఫూర్తికి అనుగుణంగా లేని సంప్రదాయాలనూ, సంస్కృతినీ విమర్శించటమూ ప్రజాస్వామ్య ఆలోచనల్లో చాలా కీలకమైనది. చాలా సహజమైనది. మార్పులు కావాలనుకునే వాళ్లందరినీ విచక్షణ లేకుండా సంస్కృతిని విచ్ఛిన్నం చేసేవారుగా చిత్రీకరించటం రాజ్యాంగం పెద్దపీట వేసిన భావనలకు వ్యతిరేకమే అవుతుంది. కాక్రోచ్ ఆందోళనలకు నాయకత్వం వహిస్తున్నవారు ప్రత్యేకంగా విదేశీ భావాలతో ప్రేరణ పొందాల్సిన అవసరంలేదు. మన రాజ్యాంగానికే అటువంటి భావాలను ప్రేరేపించే శక్తి ఉంది. ఒక మతమూ, ఒక భాషా, ఒక సంస్కృతీ, భౌగోళిక ఐక్యతా పునాదులుగా ఉండే జాతీయభావం కూడా ముందుగా పాశ్చాత్య దేశాల్లోనే బలపడింది. ఆధునిక భావాల వ్యాప్తిలో భాగంగానే భారత్‌లోనూ జాతీయవాదం వేళ్లూనుకుంది. కాకపోతే ఒక భాష, మతం ఆధారంగా ఉండే జాతీయవాదం స్థానంలో బహు భాషలనూ, బహు సంస్కృతులనూ సమానంగా చూసే జాతీయవాదం భారత్‌లో రూపుదిద్దుకోవాలని రాజ్యాంగ నిర్మాతలు ఆశించారు. మనుషులందరినీ విశ్వకుటుంబంలో భాగమనుకుంటే, విభిన్న సంస్కృతుల మధ్య ఇచ్చిపుచ్చుకోటాలు చరిత్ర పొడవునా జరగటాన్ని విస్మరించలేని వాస్తవంగా గుర్తిస్తే.. ఆందోళనకారులను విచ్ఛిన్నశక్తులుగా భావించలేం. మన సంస్కృతికి చేటుతెచ్చే సమూహాలుగా ముద్రవేయలేం. ఇతర సంస్కృతులతో ప్రభావితం కాని దేశం ప్రపంచంలో ఎక్కడా లేదు. రాజ్యాంగంలో మనం పొందుపరుచుకున్న పాశ్చాత్య భావాలతో సంప్రదాయ సంస్కృతి ఒక్కటే మారటం లేదు. మన ఆర్థిక వ్యవస్థను కూడా ఇతర దేశాల ఆర్థిక వ్యవస్థలతో ఎప్పుడో అనుసంధానం చేశాం. 1991 తర్వాత అది అనూహ్యస్థాయిలో పెరుగుతోంది. మన ఆర్థిక వ్యవస్థలోకి ఎంత ఎక్కువగా విదేశీపెట్టుబడులు వస్తే అంత గొప్పని భావించుకునే పరిస్థితుల్లో, బయట దేశాలతో ప్రేరణపొందిన శక్తులు దేశ సంస్కృతిని నాశనం చేస్తున్నాయని భావించటంలో సహేతుకత ఒకపట్టాన కన్పించదు.

ఎడిటర్ చైతన్య

తుపాను తగ్గేవరకు పునరావాస

కేంద్రాల్లోనే ఉండాలి

మొదటిపేజీ తరువాయి

అర్నబ్ తుపాను ప్రభావం పూర్తిగా తగ్గేవరకు పునరావాస కేంద్రాల్లోనే ఉండాలని మత్స్యకారులకు హోంమంత్రి అనిత సూచించారు. అర్నబ్ తుపాను నేపథ్యంలో అనకాపల్లి జిల్లా రేవు పోలవరం, బోయపాడు తీర గ్రామాల్లో మంత్రి పర్యటించి మత్స్యకారులను అప్రమత్తం చేశారు. పునరావాస కేంద్రంలో ఏర్పాట్లు, వసతులపై అధికారులను ఆరా తీశారు. పునరావాస కేంద్రంలోని స్థానికులతో మాట్లాడి పరిస్థితులను తెలుసుకున్నారు. రేవుపోలవరం, బోయపాడు తీర ప్రాంతాల్లో తుపాను ముందస్తు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. తుపాను తీరాన్ని దాటే సమయంలో బలమైన గాలులు వీచే అవకాశం ఉందని, ప్రజల భద్రత కోసం పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. తుపాను తీరం దాటే సమయంలో ప్రజలు అప్రమత్తంగా ఉంటూ అధికారుల సూచనలు పాటించాలన్నారు. హోంమంత్రి వెంట ఆర్డీవో రామలక్ష్మి, తహసీల్దార్ రమేశ్ బాబు, పలువురు నాయకులు ఉన్నారు.

పనితీరులో మార్పు రాకపోతే కఠినచర్యలు తప్పవు

మొదటిపేజీ తరువాయి

రెవెన్యూ ఉద్యోగులు సక్రమంగా, బాధ్యతాయుతంగా పనిచేసినప్పుడే ప్రజల ముఖ్యంగా రైతుల సమస్యలు తీరుతాయని ఈ విషయంలో ఇప్పటికే పలుమార్లు రెవెన్యూ ఉద్యోగులను ఆదేశించినప్పటికీ పూర్తిస్థాయి ఫలితాలు కనిపించలేదని భవిష్యత్తులో మార్పురాకపోతే అధికారులు, ఉద్యోగులపై కఠిన చర్యలు తీసుకుంటామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి

హెచ్చరించారు. మంగళవారం నాడు ఉమ్మడి మెదక్ జిల్లాలోని రెవెన్యూ, రిజిస్ట్రేషన్, హౌసింగ్ శాఖల పనితీరుపై సంగారెడ్డి కలెక్టరేట్‌లో మంత్రి పొంగులేటి సుదీర్ఘంగా సమీక్షించారు. ఈ సమావేశంలో మంత్రి మాట్లాడుతూ, రాష్ట్రంలో భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం చూపడంతో పాటు భూ రికార్డుల్లో పారదర్శకత తీసుకురావడమే లక్ష్యంగా ప్రభుత్వం రీ సర్వే చేపట్టింది

భూ సర్వే నిర్వహణకు సంబంధించి పలువురు తహసీల్దార్లు, సర్వేయర్లతో ముఖాముఖి నిర్వహించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. సర్వే కోసం ఎన్ని గ్రామాలను కేటాయించారు, ఇప్పటివరకు ఎన్ని గ్రామాల్లో సర్వే పూర్తయింది, ఏ విధంగా సర్వే నిర్వహిస్తున్నారు, రోజుకు ఎన్ని ఎకరాల భూమిని సర్వే చేస్తున్నారు, సర్వే పూర్తి చేయడానికి ఎంత సమయం పడుతోంది తదితర అంశాలపై ఆరా తీశారు.

సర్వే సమయంలో సంబంధిత రైతుకు తన భూమి ఎంత విస్తీర్ణంలో ఉందో స్పష్టంగా తెలియజేయాలని తహసీల్దార్లు, సర్వేయర్లకు సూచించారు. భూమి విస్తీర్ణం, సరిహద్దులకు సంబంధించిన వివరాలను క్షుణ్ణంగా పరిశీలించి, రైతులకు ఎలాంటి సందేహాలు లేకుండా వివరించాలని పేర్కొన్నారు.

తహసీల్దార్ నుంచి జిల్లా కలెక్టర్ వరకు రెవెన్యూ అధికారులు సర్వే ప్రక్రియను క్రమం తప్పకుండా పర్యవేక్షించాలని సూచించారు. క్షేత్రస్థాయిలో సర్వే పనుల పురోగతిని స్వయంగా పరిశీలిస్తూ, రైతుల సమస్యలు, అభిప్రాయాలను తెలుసుకోవాలని ఆదేశించారు. భూ సమస్యల పరిష్కారంలో జాప్యం లేకుండా, రైతులకు ఇబ్బందులు కలగకుండా సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

ఏడాదిన్నరలోపు వ్యవసాయ భూములతో పాటు ఆబాదీ ఆస్తుల రీ సర్వేను పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు వెల్లడించారు. తొలి దశలో ప్రతి జిల్లాలో 70 గ్రామాల్లో రీ సర్వే కొనసాగుతోందని, రీ సర్వే జరుగుతున్న గ్రామాల్లో జిల్లా కలెక్టర్లు, రెవెన్యూ అధికారులు క్షేత్రస్థాయిలో విస్తృతంగా పర్యటించాలని సూచించారు.

రాష్ట్రంలో అర్హులైన ప్రతి పేద కుటుంబానికి సొంతింటి కల సాకారమయ్యే వరకు విడతలవారీగా ఇళ్ల మంజూరు కొనసాగుతుందని మంత్రి పొంగులేటి స్పష్టం చేశారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులపై నిర్మాణ వ్యయ భారాన్ని తగ్గించేందుకు సిమెంట్ బ్యాగ్‌ను కేవలం రూ.230కే అందించేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు.

డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల నిర్మాణ పనులు వేగవంతం

అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల నిర్మాణాలను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని మంత్రిగారు ఆదేశించారు. డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల కేటాయింపులు వేగవంతంగా, పూర్తి పారదర్శకంగా, అర్హత ప్రాతిపదికన జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

సమీక్షకు ముందు పలువురు ప్రజాప్రతినిధులు తమ నియోజకవర్గాల్లో నెలకొన్న భూ సమస్యలు, డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు, ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపులకు సంబంధించిన అంశాలను మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. ఆయా సమస్యలను పరిశీలించి పరిష్కరించేందుకు సంబంధిత జిల్లా కలెక్టర్లకు మంత్రి పలు సూచనలు చేశారు. ప్రజాప్రతినిధులు అందించిన సలహాలు, సూచనలను స్వీకరించారు.

ఈ సమావేశంలో ఎంపీ రఘునందన్ రావు, సురేశ్ షెట్కర్, ఎమ్మెల్సీ అంజిరెడ్డి, ఎమ్మెల్యేలు చింతా ప్రభాకర్, సునీతా లక్ష్మారెడ్డి, మాణిక్‌రావు, కొత్త ప్రభాకర్ రెడ్డి, సంజీవరెడ్డి ,సంగారెడ్డి, మెదక్, సిద్దిపేట జిల్లాల కలెక్టర్లు ప్రతీక్ జైన్, హైమావతి, ప్రతిమా సింగ్‌లతో పాటు అదనపు కలెక్టర్లు, సబ్ కలెక్టర్, రెవెన్యూ డివిజనల్ అధికారులు, తహసీల్దార్లు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

తెలంగాణలో మళ్లీ అధికారంలోకి

వచ్చేది కాంగ్రెస్ పార్టీనే

మొదటిపేజీ తరువాయి

వచ్చే ఎన్నికల్లో 100 సీట్లే మా లక్ష్యం.. బీజేపీకి రెండు ఎంపీ సీట్లు వస్తే ఎక్కువ: టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్

: తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ క్షేత్రస్థాయిలో బలంగా ఉందని, వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో 100 సీట్లు సాధించడమే తమ లక్ష్యమని టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చే పరిస్థితి లేదని, ప్రస్తుతం ఆ పార్టీకి ఉన్న ఎనిమిది ఎంపీ సీట్లలో వచ్చే ఎన్నికల్లో రెండు స్థానాలు గెలుచుకున్నా ఎక్కువేనని వ్యాఖ్యానించారు. అలాగే బీజేపీకి చెందిన ఎనిమిది మంది ఎమ్మెల్యేల్లో ఒక్కరు కూడా గెలిచే పరిస్థితి ఉండదని అన్నారు. తాజాగా నిర్వహించిన చిట్‌చాట్‌లో మహేష్ కుమార్ గౌడ్ రాష్ట్ర రాజకీయాలు, కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరు, ప్రతిపక్ష పార్టీల వైఖరిపై తన అభిప్రాయాలను వెల్లడించారు. తెలంగాణలో మరోసారి అధికారంలోకి వచ్చేది కాంగ్రెస్ పార్టీయేనని ఆయన స్పష్టం చేశారు.

వచ్చే ఎన్నికల్లో 100 సీట్లే టార్గెట్

రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ 100 స్థానాలు సాధించడమే తమ లక్ష్యమని మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, ఉచిత విద్యుత్, సన్నబియ్యం పంపిణీ, ఇందిరమ్మ ఇళ్ల పథకం, ఉద్యోగ నియామకాలు తమకు రాజకీయంగా బలాన్నిస్తాయని ధీమా వ్యక్తం చేశారు. ఈ పథకాల ద్వారా లబ్ధి పొందినవారితో పాటు 90 వేల ఉద్యోగాలు పొందినవారు కూడా కాంగ్రెస్‌కు మద్దతుగా ఉంటారని పేర్కొన్నారు.

ప్రభుత్వాలు వస్తుంటాయి, పోతుంటాయని, కానీ రాజకీయ పార్టీ శాశ్వతంగా ఉంటుందని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ పార్టీనే తమకు ప్రధాన బలమని, క్షేత్రస్థాయిలో పార్టీ పటిష్టంగా ఉందని చెప్పారు.

బీజేపీకి భవిష్యత్తు లేదంటూ వ్యాఖ్యలు

తెలంగాణలో బీజేపీ బలం తగ్గుతోందని మహేష్ కుమార్ గౌడ్ అభిప్రాయపడ్డారు. ప్రస్తుతం ఆ పార్టీకి ఉన్న ఎనిమిది ఎంపీ స్థానాల్లో రెండు గెలిచినా ఎక్కువేనని, ఎనిమిది మంది ఎమ్మెల్యేల్లో ఒక్కరు కూడా తిరిగి గెలిచే పరిస్థితి లేదని వ్యాఖ్యానించారు.

షేక్ ఆడించిన అభిషేక్ శర్మ..

మొదటిపేజీ తరువాయి

ఎదుర్కొన్న తొలి బంతికే ఎక్కువసార్లు సిక్స్ కొట్టిన వారి జాబితాలో అభిషేక్ శర్మ (8 సార్లు) తొలి స్థానంలో ఉన్నాడు.

తొలి ఓవర్‌లో ఎక్కువసార్లు సిక్సులు బాదిన ఘనత అభిషేక్ శర్మదే. ఇప్పటివరకు 17 మ్యాచుల్లో తొలి ఓవర్‌లో సిక్స్ కొట్టాడు.

అతి తక్కువ బంతుల్లో భారత్ 50 పరుగులు పూర్తి చేసుకున్నది ఈ మ్యాచ్‌లోనే. 2.2 ఓవర్లలో 50 పరుగుల మైలురాయి దాటేసింది. ఫుల్ మెంబర్ దేశాల్లో భారత్‌దే తొలి స్థానం.

తొలి ఓవర్‌లో భారత్‌కు 26 పరుగులు వచ్చాయి. ఐసీసీ ఫుల్ మెంబర్ హోదా ఉన్న దేశంపై మరో దేశానికి ఇవే అత్యధిక పరుగులు.

వేగంగా 50 పరుగులు చేసిన భారత బ్యాటర్ల జాబితా టాప్ 5లో అభిషేక్ శర్మ రెండోసారి స్థానం సంపాదించాడు. ఈ మ్యాచ్‌లో 15 బంతుల్లో అర్ధశతకం బాదాడు. అంతకుముందు 14 బంతుల్లో 50 చేశాడు.

భారత్ టీ20ల్లో వేగంగా 100 పరుగులు చేసిన మ్యాచ్ ఇదే. ఇప్పుడు 5 ఓవర్లు కాగా, గత రికార్డు 6 ఓవర్లు. అప్పుడు అఫ్గానిస్థాన్‌పై ఈ ఘనత సాధించింది.

పవర్ ప్లేలో అత్యధిక పరుగులు సాధించిన జట్టు భారత్. తొలి ఆరు ఓవర్లలో 118 పరుగులు చేశారు మన బ్యాటర్లు.

మ్యాచ్‌లో ఏ ఓవర్‌లో ఏం జరిగిందో తెలుసుకోవడానికి క్లిక్ చేయండి

న్యూజిలాండ్‌పై ఓ ఇన్నింగ్స్‌లో అత్యధిక సిక్స్‌లు బాదిన రెండో బ్యాటర్‌గా అభిషేక్ శర్మ (11) నిలిచాడు. భారతీయుల్లో అతడే ఫస్ట్.

టీ20ల్లో అత్యధిక శతకాలు సాధించిన ఆరో బ్యాటర్ అభిషేక్ (4). రోహిత్ శర్మ కెరీర్‌లో ఐదు శతకాలు ఉన్నాయి.

సెంచరీ సాధించినప్పుడు రెండో అత్యధిక స్ట్రైక్ రేట్ ఉన్నది అభిషేక్ శర్మకే. ఈ మ్యాచ్‌లో 297.36 స్ట్రయిక్ రేట్‌తో ఆడాడు. ఈ జాబితాలో తొలి స్థానం కూడా అతడిదే. అఫ్గానిస్థాన్‌పై ఈ ఏడాదే 317.64 స్ట్రయిక్ రేట్‌తో సెంచరీ కొట్టాడు.

190o పరుగుల లక్ష్యాన్ని అతి తక్కువ ఓవర్లలో ఛేజ్ చేసిన జట్టు భారత్. 13.2 రెండో ఓవర్లలో ఈ మ్యాచ్‌లో 199 కొట్టింది. (ఐసీసీ ఫుల్ మెంబర్ దేశాల్లో)

టీ20ల్లో వేగవంతమైన 150 పరుగుల రికార్డును భారత్ ఈ మ్యాచ్‌లో సాధించింది. 7.2 ఓవర్లలోనే మన బ్యాటర్లు 150 పరుగులు చేశారు.

ఛేజింగ్‌లో ఎక్కువ బాల్స్ మిగిలిన ఉన్న మ్యాచ్ ఇదే. 40 బంతులు మిగిలి ఉండగానే మన జట్టు గెలిచేసింది. (ఫుల్ మెంబర్ దేశాల్లో)

ఫుల్ మెంబర్ దేశాలు అంటే.. అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ లో ప్రస్తుతం 12 పూర్తి సభ్య దేశాలు ఉన్నాయి. మిగిలిన అసోసియేట్ దేశాలు. ఈ జాబితాలో భారత్, ఆస్ట్రేలియా, ఇంగ్లాండ్, దక్షిణాఫ్రికా, న్యూజిలాండ్, వెస్టిండీస్, పాకిస్థాన్, శ్రీలంక, జింబాబ్వే, బంగ్లాదేశ్, అఫ్గానిస్థాన్, ఐర్లాండ్ ఉన్నాయి.

ఫ్లాట్‌గా ముగిసిన మార్కెట్ సూచీలు

మొదటిపేజీ తరువాయి

దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు ఫ్లాట్‌గా ముగిశాయి . చమురు ధరలు గరిష్ఠ సాయిల వద్ద కొనసాగుతుండడం, ఈ వారం చివర్లో యూఎస్ ఫెడరల్ రిజర్వ్ పాలసీ నిర్ణయాలు వెలువడనుండడంతో మదుపర్లు అప్రమత్తంగా వ్యవహరించారు. ముఖ్యంగా ఐటీ, ప్రైవేట్ బ్యాంక్ స్టాక్స్‌లో అమ్మకాల ఒత్తిడి ఎదురైంది. దీంతో రోజంతా లాభనష్టాల మధ్య కదలాడిన సూచీలు.. చివరికి స్వల్ప నష్టంతో ఫ్లాట్‌గా ముగిశాయి.

సెన్సెక్స్ ఉదయం 73,484.38 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 73,606.75) నష్టాల్లో ప్రారంభమైంది. ట్రేడింగ్ సెషన్‌లో ఎక్కువ భాగం నష్టాల్లోనే కదలాడింది. ఇంట్రాడేలో కనిష్ఠాల నుంచి 400 పాయింట్లు కోలుకొని చివరికి 8.08 పాయింట్ల నష్టంతో 73,598.67 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 3.45 పాయింట్లు కోల్పోయి 22,749.75 వద్ద ముగిసింది. డాలరుతో పోలిస్తే రూపాయి మారకం విలువ 95.11గా ఉంది. సెన్సెక్స్ 30లో ఎస్‌బీఐ, యాక్సిస్ బ్యాంక్, ఏషియన్ పెయింట్స్, హెచ్‌డీఎఫ్‌సీ, ఐసీఐసీఐ బ్యాంక్ షేర్లు ప్రధానంగా నష్టపోగా.. భారతీ ఎయిర్‌టెల్, ట్రెంట్, మారుతీ సుజుకీ, పవర్ గ్రిడ్, ఎటర్నల్, బీఈఎల్ షేర్లు లాభపడ్డాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ ధర 115.86 డాలర్ల వద్ద కొనసాగుతోంది. బంగారం ఔన్స్ 3,998.37 డాలర్ల వద్ద ట్రేడవుతోంది.

మొన్న బ్రేకింగ్ బ్యాడ్.. ఇప్పుడు ప్రిజన్ బ్రేక్:

విజయ్‌పై స్టాలిన్ విమర్శలు

మొదటిపేజీ తరువాయి

తమిళనాడులో విజయ్ ప్రభుత్వానికి వరుసగా చిక్కులు ఎదురవుతున్నాయి. ఇటీవలే ఆ పార్టీకి చెందిన కార్యకర్త ఒకరు డ్రగ్స్ అక్రమ రవాణా చేస్తూ పట్టుపడగా.. ఇప్పుడు తేనిలోని జైలు నుంచి ఖైదీలు పారిపోయారు. వీటిపై మాజీ ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ (వీఖ క్ఘుశ్రీఅఅ) విమర్శనాస్త్రాలు సంధించారు. మొన్న 'బ్రేకింగ్ బ్యాడ్'.. ఇప్పుడు 'ప్రిజన్ బ్రేక్' అంటూ సోషల్ మీడియాలో పోస్టు పెట్టారు. ప్రముఖ వెబ్ సిరీస్‌ల పేర్లతో రాష్ట్రంలోని శాంతి భద్రతలను పోల్చడం గమనార్హం.

"తమిళనాడులో 'బ్రేకింగ్ బ్యాడ్' తర్వాత 'ప్రిజన్ బ్రేక్' మొదలైంది. బెయిల్‌పై బయట ఉన్న నేరస్థులనే పర్యవేక్షించడం లేదనుకున్నాను. జైలులో ఉన్న ఖైదీలు తప్పించుకుంటున్నా ఈ ప్రభుత్వం చూస్తూ కూర్చుంటోంది. ఇప్పటికే పుళల్ జైలు నుంచి ఇద్దరు ఖైదీలు తప్పించుకున్న ఘటన మరవకముందే.. ఇప్పుడు తేని జైలు నుంచి 17 మంది పారిపోయారు (ప్రభవఅఅ యిఅశ్రీఎతీమ్ఘన). 1995 తర్వాత ఒకేసారి ఇంతమంది ఖైదీలు పారిపోవడం ఇదే తొలిసారి అని తెలుస్తోంది. భద్రతా ఏర్పాట్లు, మెరుగైన సాంకేతికత ఉన్న సమయంలో ఇలాంటి ఘటనలు జరగడం ఏమాత్రం ఆమోదయోగ్యం కాదు. బయట ఉన్న నేరగాళ్లు స్వేచ్ఛగా నేరాలు చేస్తున్నారు. లోపల ఉన్న ఖైదీలు ధైర్యంగా తప్పించుకుంటున్నారు. మొత్తం మీద ఎవరికీ ఉపయోగపడని ప్రభుత్వం మనది. వారు ప్రజలను రక్షించరు. ప్రజలే తమను తాము కాపాడుకోవాల్సిన పరిస్థితికి తమిళనాడు చేరింది" అని ఎక్స్‌లో స్టాలిన్ (వీఖ క్ఘుశ్రీఅఅ) తీవ్ర విమర్శలు చేశారు.

రూ.100 కోట్ల విలువైన 135 కిలోల డ్రగ్స్ అక్రమ రవాణా చేసిన కేసులో ఇటీవల నాగపట్టణానికి చెందిన టీవీకే నేత ఒకరు అరెస్టయ్యారు. దానిపై స్టాలిన్ తీవ్ర విమర్శలు చేశారు. బ్రేకింగ్ బ్యాడ్ అనే వెబ

RN NO. TELTEL/2014/61071
జన తెలంగాణ
తెలుగు దిన పత్రిక
బుధవారం అక్టోబర్ 28, 2026

రైతులు సంఘటితమైతేనే మంచి ధర, మార్కెట్ సౌకర్యం:
'రైతు నేస్తం'లో రైతు సంఘాలకు ప్రత్యేక అవగాహన

- రైతు ఉత్పత్తిదారుల సంఘాల బలోపేతానికి ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటోంది: వ్యవసాయ ఉత్పత్తి కమిషనర్ డవ్యవసాయ శాఖ కార్యదర్శి శ్రీ కె. సురేంద్ర మోహన్, ఐ.ఏ.ఎస్.

- సంఘాల ఆధ్వర్యంలో కస్టమ్ హైరింగ్ సెంటర్లు: చిన్న రైతులకు అద్దెకు యంత్రాలు, సంఘాలకు ఆదాయం

- గెర్కిన్స్, మునగ పాడి ఎగుమతుల్లో రైతులకు అధిక ఆదాయ మార్గాలు

- ఎల్‌నినో ప్రత్యామ్నాయ ప్రణాళిక, నేల సంరక్షణకు 'ఖేత్ బచావో అభియాన్'



హైదరాబాద్, అక్టోబర్ 27: జన తెలంగాణ

పంట పండించడం ఒక ఎత్తయితే, పండిన పంటను మంచి ధరకు అమ్ముకోవడం మరో ఎత్తు. ఒక్కడిగా మార్కెటింగ్ చేసుకునే రైతుకు మంచి ధర, మెరుగైన మార్కెట్ సౌకర్యాలు, పంటకు డిమాండ్ దొరకడం కష్టమవుతోంది. రైతులంతా కలిసి రైతు ఉత్పత్తిదారుల సంఘాలుగా (ఖీూశాలు) ఏర్పడినా, మహిళా స్వయం సహాయక సంఘాలు (గాఎ+లు), ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల (గ్రూఖూ) సభ్యులుగా చేరినా ఈ ఇబ్బందులు తగ్గుతాయని వ్యవసాయ శాఖ స్పష్టం చేసింది. సంఘటితంగా ఉంటే పంటకు డిమాండ్ పెరగడంతో పాటు మంచి ధర కూడా దక్కుతుందని తెలిపింది.

ఈ సంఘాల్లోని రైతులకు తెలంగాణ ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తోంది. ఇందులో భాగంగా వారి కోసమే 'రైతు నేస్తం' 112వ ఎపిసోడ్‌ను మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రత్యేకంగా నిర్వహించారు. వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ తుమ్మల నాగేశ్వరరావు ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం ఏర్పాటైంది. వ్యవసాయ ఉత్పత్తి కమిషనర్ డవ్యవసాయ శాఖ కార్యదర్శి శ్రీ కె. సురేంద్ర మోహన్, ఐ.ఏ.ఎస్. ముఖ్య అతిథిగా పాల్గొని, రైతు ఉత్పత్తిదారుల సంఘాల అభివృద్ధికి ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటోందని చెప్పారు.

రైతు సంఘాల బలోపేతమే లక్ష్యం

కార్యక్రమంలో ప్రసంగించిన వ్యవసాయ శాఖ సంచాలకులు డాక్టర్ బి. గోపి, ఐ.ఏ.ఎస్. మాట్లాడుతూ, రైతు ఉత్పత్తిదారుల సంఘాల బలోపేతానికి ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుంటోందని చెప్పారు. అందులో భాగంగానే ఈ రోజు 'రైతు నేస్తం' ప్రత్యేక కార్యక్రమాన్ని వీరి కోసమే నిర్వహించామని తెలిపారు. రైతు ఉత్పత్తిదారుల సంఘాలను ఆర్థికంగా బలోపేతం చేసి, చిన్న, సన్నకారు రైతుల ఆదాయాన్ని పెంచడమే లక్ష్యంగా వ్యవసాయ శాఖ పనిచేస్తోందన్నారు. పథకాల లబ్ధిదారుల ఎంపికలో క్షేత్రస్థాయి అధికారులు ఈ సంఘాలకు ప్రత్యేక గుర్తింపు ఇవ్వాలని ఆయన సూచించారు.

అద్దెకు యంత్రాలు: కస్టమ్ హైరింగ్ సెంటర్లులి

వ్యవసాయ యాంత్రీకరణలో భాగంగా కస్టమ్ హైరింగ్ సెంటర్లను (జఎజ) ఏర్పాటు చేస్తున్నారు. చిన్న, సన్నకారు రైతులు ప్రతి యంత్రాన్నీ కొనుక్కోలేరు. అందుకే ఖీూశాలు, గాఎ+లు, గ్రూఖూ ద్వారా ఈ కేంద్రాలు ఏర్పాటవుతాయి. యంత్రాలను అద్దెకు ఇవ్వడం వల్ల ఆ సంఘాలకు ఆదాయం వస్తుంది, చిన్న రైతులకు ఖర్చు తగ్గుతుంది. భూమి అభివృద్ధి, విత్తనం--నాటడం, అంతరకృషి, సస్యరక్షణ, కోత--నూర్పిడి, కోత అనంతర పనులు, పంట అవశేషాల నిర్వహణ అనే ఏడు విభాగాల్లో 37 రకాల యంత్రాలు ఈ కేంద్రాల్లో అందుబాటులో ఉంటాయి. వీటిలో పవర్ టిల్లర్, రోటోవేటర్, విత్తన--ఎరువు డ్రిల్, పవర్ స్ప్రేయర్లు, కిసాన్ డ్రోన్, కంబైన్ హార్వెస్టర్, పసుపు బాయిలర్, పాలిషర్, స్ట్రా బేలర్ ఉన్నాయి. దీనివల్ల కూలీల కొరత తగ్గి, ఖర్చు, సమయం ఆదా అవుతాయి. పథకం నియమాలు, ఆన్‌లైన్ దరఖాస్తు విధానం, రైతులు నేరుగా పొందే ప్రయోజనాలను వ్యవసాయ కమిషనరేట్ అధికారులు వివరించారు.

ఎల్‌నినో జాగ్రత్తలు, నేల సంరక్షణ

ఎల్‌నినో నేపథ్యంలో అమలు చేయాల్సిన ప్రత్యామ్నాయ (కాంటింజెన్సీ) ప్రణాళిక, క్షేత్రస్థాయిలో చేపట్టాల్సిన చర్యలు, రైతులకు ఇవ్వాల్సిన అవగాహనపై అధికారులు వివరించారు. 'ఖేత్ బచావో అభియాన్' అమలు తీరు, నేల సంరక్షణ లక్ష్యాలను కూడా విపులంగా చర్చించారు.

ఎగుమతిదారులు, కొనుగోలుదారుల అనుభవాలులి

పంటలను పెద్ద ఎత్తున కొనే సంస్థలు, అగ్రిగేటర్లు, విలువ జోడించిన ఉత్పత్తులు తయారు చేసే కంపెనీలు, దేశీయంగా, విదేశాలకు ఎగుమతి చేస్తున్న సంస్థల ప్రముఖులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. రైతులు, రైతు సంఘాలు, మహిళా సంఘాలు, సహకార సంఘాలు అధిక ఆదాయం ఎలా పొందవచ్చో వారు వివరించారు.

సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ డివిజన్‌లోని కోహీర్ మండలంలో రైతులు 'గెర్కిన్స్' అనే ప్రత్యేక రకం కీరదోసను పండిస్తున్నారు. వాటిని విదేశాలకు ఎగుమతి చేస్తున్న కంపెనీ ప్రతినిధులు, స్వల్ప కాలంలో ఈ పంటను ఎలా సాగు చేయాలో, పంట తర్వాత విలువ జోడించిన ఉత్పత్తులుగా మార్చి ఇతర దేశాలకు ఎలా పంపుతున్నారో చెప్పారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో మునగ ఆకులను సేకరించి, పొడిగా తయారుచేసి విదేశాలకు ఎగుమతి చేస్తున్న కంపెనీ ప్రతినిధులు తమ అనుభవాలను రైతులతో పంచుకున్నారు.

రబీ సాగుకు సూచనలు

రబీ సీజన్‌లో పంటల ఎంపికపై కూడా వ్యవసాయ శాఖ రైతులకు సూచనలు చేసింది. నవంబర్ మొదటి పక్షం వరకు పప్పుధాన్యాలు, నూనెగింజలు విత్తుకోవచ్చు. నవంబర్ 16 తర్వాత పెసర, మినుము, జొన్న, పొద్దుతిరుగుడు, వేరుశనగ మాత్రమే అనుకూలం. నీటి లభ్యతను బట్టి పంటను ఎంచుకోవాలని, కుసుమ, శనగ, పెసర, మినుము తక్కువ నీటితో పండుతాయని, జొన్న, పొద్దుతిరుగుడు, వేరుశనగకు తగినంత నీరు అవసరమని తెలిపింది. పూత, కాయ నిండే దశల్లో తప్పనిసరిగా నీరు అందించాలని, సిఫారసు చేసిన రకాలనే అధికారిక డీలర్ల నుంచి కొనుగోలు చేయాలని సూచించింది.

రైతులు సంఘాలుగా ఏర్పడి, ప్రభుత్వ పథకాలను, మార్కెటింగ్ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని వ్యవసాయ శాఖ

ప్రజా బాట తో మెరుగైన విద్యుత్ సేవలు

నేడు 359 నిర్వహణ పనులు పూర్తి

-- 2,787 మంది అధికారులు, సిబ్బంది భాగస్వామ్యం



హైదరాబాద్, అక్టోబర్ 27, జన తెలంగాణ

విద్యుత్ వినియోగదారులకు నాణ్యమైన, విశ్వసనీయమైన విద్యుత్ సరఫరా అందించడమే లక్ష్యంగా టీజీఎస్‌పీడీసీఎల్ చేపట్టిన ప్రజాబాట--బస్తీబాట కార్యక్రమం ద్వారా క్షేత్రస్థాయిలో విద్యుత్ నిర్వహణ పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. అక్టోబర్ 27 నాటికి మొత్తం 359 పనులు పూర్తి చేశారు.

ఈ కార్యక్రమంలో భాగంగా 8 డీటీఆర్ డిస్ట్రిబ్యూషన్ బాక్సులు, 15 డీటీఆర్ కేబుళ్ల మార్పిడంతో పాటు, 23 ఏబీ స్విచ్‌లు, హెచ్‌జీ ఫ్యూజులకు మరమ్మతులు చేపట్టారు. 122 డీటీఆర్ యార్డులను శుభ్రం చేశారు. అలాగే వదులుగా ఉన్న విద్యుత్ లైన్లను 19 చోట్ల సరిచేసి, 80 చోట్ల తీగజాతి మొక్కలను, మరో 80 చోట్ల చెట్ల కొమ్మలను తొలగించారు. రెండు డీటీఆర్ ప్లింత్‌ల ఎత్తు పెంచడంతో పాటు, 7 లో-వోల్టేజీ సమస్యలను పరిష్కరించి, 3 వినియోగదారుల అవగాహన శిబిరాలు నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో 2 చీఫ్ ఇంజినీర్లు, 17 సూపరింటెండింగ్ ఇంజినీర్లు, 45 డివిజనల్ ఇంజినీర్లు, 110 ఏడీఈలు, 400 ఏఈలు, 2,213 మంది ఓఅండ్ఎం సిబ్బంది, ఆర్టిజన్లు సహా మొత్తం 2,787 మంది పాల్గొన్నారు. కాప్రా, చందానగర్, బాలానగర్, కూకట్‌పల్లి, మాదాపూర్, శంషాబాద్‌తో పాటు వనపర్తి, సిద్దిపేట తదితర ప్రాంతాల్లో అధికారులు పర్యటించి విద్యుత్ లైన్లు, డీటీఆర్‌లను పరిశీలించారు. రైతులు, వినియోగదారులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు.

టీజీఎస్‌పీడీసీఎల్ డైరెక్టర్ (ఆపరేషన్స్) అక్టోబర్ 27న మెహదీపట్నం డివిజన్‌లోని గోల్కొండ సెక్షన్‌లో బస్తీబాట కార్యక్రమంలో పాల్గొని విద్యుత్ లైన్లు, డీటీఆర్‌ల నిర్వహణను పరిశీలించారు. ఈ సందర్భంగా మెట్రో జోన్ చీఫ్ ఇంజినీర్, సెంట్రల్ సర్కిల్ సూపరింటెండింగ్ ఇంజినీర్, మెహదీపట్నం డివిజనల్ ఇంజినీర్ పాల్గొన్నారు. క్షేత్రస్థాయిలో గుర్తించిన లోపాలను సకాలంలో సరిచేసి, విద్యుత్ భద్రతకు ప్రాధాన్యతనిస్తూ వినియోగదారులకు మెరుగైన సేవలు అందించాలని డైరెక్టర్ సూచించారు.

ప్రజలకు చేరువగా విద్యుత్ సేవలను అందించడం, ముందస్తు నిర్వహణ ద్వారా విద్యుత్ ప్రమాదాలను నివారించడం, సరఫరా అంతరాయాలను తగ్గించడం లక్ష్యంగా ప్రజాబాట--బస్తీబాట కార్యక్రమాన్ని టీజీఎస్‌పీడీసీఎల్ కొనసాగిస్తోంది.

ఎల్‌నినో ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు ప్రత్యామ్నాయ పంటలు, అదనపు ఆదాయ మార్గాలపై రైతులకు అవగాహన కల్పించాలి: టీజీఎస్‌పీడీసీఎల్ సీఎండీ జితేశ్ వి. పటేల్

నీటి పొదుపు, పంటల వైవిధ్యీకరణ, వ్యవసాయ విద్యుత్ వినియోగాన్ని సమర్థంగా నిర్వహించే మార్గాలపై పరిశోధనా సంస్థలతో చర్చలు

రంగారెడ్డి జోన్ పరిధిలోని రైతులకు శాస్త్రీయ సమాచారాన్ని చేరవేయాలని అధికారులకు ఆదేశాలు



హైదరాబాద్, అక్టోబర్ 27, జన తెలంగాణ

ఎల్‌నినో ప్రభావం నేపథ్యంలో భవిష్యత్తులో నీటి లభ్యతలో ఏర్పడే మార్పులను దృష్టిలో ఉంచుకుని, రైతులు ప్రత్యామ్నాయ పంటల సాగుతో పాటు అదనపు ఆదాయ మార్గాలపై దృష్టి సారించేలా అవగాహన కల్పించాలని టీజీఎస్‌పీడీసీఎల్ సీఎండీ జితేశ్ వి. పటేల్ సూచించారు. నీటి వనరులను పొదుపుగా వినియోగించుకోవడం, తక్కువ నీటి అవసరమయ్యే పంటలను ప్రోత్సహించడం, వ్యవసాయ విద్యుత్‌ను సమర్థవంతంగా వినియోగించుకోవడం ద్వారా రైతులకు ప్రయోజనం చేకూర్చవచ్చని ఆయన పేర్కొన్నారు.

ఈ నేపథ్యంలో మంగళవారం రాజేంద్రనగర్‌లోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఆయిల్ సీడ్స్ రీసెర్చ్ (××ూ=), ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మిల్లెట్స్ రీసెర్చ్ (××వీ=), డైరెక్టరేట్ ఆఫ్ పౌల్ట్రీ రీసెర్చ్ (ణూ=), తెలంగాణ వెటర్నరీ యూనివర్సిటీలను సీఎండీ సందర్శించి, ఆయా సంస్థల ఉన్నతాధికారులు, శాస్త్రవేత్తలతో చర్చించారు. ఎల్‌నినో ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు వ్యవసాయ రంగంలో చేపట్టాల్సిన ముందస్తు చర్యలు, ప్రత్యామ్నాయ పంటల సాగు, నీటి సంరక్షణ, రైతులకు అదనపు ఆదాయాన్ని అందించే అవకాశాలపై అభిప్రాయాలను పంచుకున్నారు.

ఈ సందర్భంగా ××ూ= డైరెక్టర్ డాక్టర్ ఆర్.కె. మాథూర్, ××వీ= అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ జి. శ్యామ్ ప్రసాద్, ణూ= ఇన్‌చార్జి డైరెక్టర్ ఎస్.ఎస్. పాల్, తెలంగాణ వెటర్నరీ యూనివర్సిటీ రిజిస్ట్రార్ శరత్ చంద్రలతో సీఎండీ వివిధ అంశాలపై చర్చించారు.

ఎల్‌నినో ప్రభావంతో వర్షపాతం తగ్గే పరిస్థితులు ఏర్పడితే వ్యవసాయ రంగంపై పడే ప్రభావాన్ని ముందుగానే అంచనా వేసి, అందుబాటులో ఉన్న నీటి వనరులకు అనుగుణంగా పంటలను ఎంపిక చేసుకునేలా రైతులకు శాస్త్రీయ మార్గదర్శకత్వం అందించాలని సీఎండీ సూచించారు. వరి వంటి అధిక నీటి అవసరమయ్యే పంటలకు ప్రత్యామ్నాయంగా నేల స్వభావం, స్థానిక వాతావరణ పరిస్థితులు, నీటి లభ్యతను బట్టి నూనెగింజలు, చిరుధాన్యాలు తదితర పంటల సాగు అవకాశాలను పరిశీలించాలని పేర్కొన్నారు.

ముఖ్యంగా జొన్న, సజ్జ, రాగి, కొర్ర వంటి చిరుధాన్యాల సాగు పద్ధతులు, అనుకూలమైన విత్తన రకాలు, పంటల యాజమాన్య పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించేందుకు ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మిల్లెట్స్ రీసెర్చ్ నిపుణుల సహకారం తీసుకోవాలని సూచించారు. పంటల ఎంపికలో నీటి లభ్యతతో పాటు మార్కెట్ డిమాండ్, సాగు వ్యయం, రైతులకు లభించే ఆదాయాన్ని కూడా పరిగణనలోకి తీసుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు.

అలాగే, పౌల్ట్రీ, పశుసంవర్ధక రంగాల ద్వారా రైతులు అదనపు ఆదాయాన్ని పొందే అవకాశాలపై సంబంధిత నిపుణులతో చర్చించారు. పంటల వైవిధ్యీకరణతో పాటు అనుబంధ వ్యవసాయ కార్యకలాపాలను ప్రోత్సహించడం ద్వారా రైతుల ఆదాయ వనరులను విస్తరించవచ్చని, నీటి వనరులపై ఒత్తిడిని తగ్గించే అవకాశాలుంటాయని పేర్కొన్నారు.

రంగారెడ్డి జోన్ రైతులకు క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించాలని ఆదేశాలు

పరిశోధనా సంస్థల సందర్శనలో చర్చించిన అంశాలను రంగారెడ్డి జోన్ పరిధిలోని రైతులకు చేరవేయాలని సీఎండీ జితేశ్ వి. పటేల్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ మేరకు రంగారెడ్డి జోన్ చీఫ్ ఇంజినీర్ శ్రీ ఎల్. గోపయ్య, సంబంధిత సూపరింటెండింగ్ ఇంజినీర్లు రైతులకు ప్రత్యామ్నాయ పంటలు, చిరుధాన్యాల సాగు, నీటి పొదుపు, వ్యవసాయ విద్యుత్ వినియోగంపై అవగాహన కల్పించేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు.

పరిశోధనా సంస్థల శాస్త్రవేత్తల సహకారంతో రైతులకు ఉపయోగపడే శాస్త్రీయ సమాచారాన్ని సేకరించి, క్షేత్రస్థాయి విద్యుత్ అధికారులు, సిబ్బంది ద్వారా గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. స్థానిక పరిస్థితులకు అనుగుణంగా పంటల ఎంపిక, నీటి సమర్థ వినియోగం, ప్రత్యామ్నాయ ఆదాయ మార్గాలపై రైతులకు స్పష్టమైన సమాచారం అందించాలని పేర్కొన్నారు.

నీటి వినియోగాన్ని తగ్గించడం ద్వారా సాగునీటి పంపింగ్‌కు అవసరమయ్యే విద్యుత్ వినియోగాన్ని కూడా సమర్థంగా నిర్వహించే అవకాశం ఉంటుందని సీఎండీ తెలిపారు. నీరు, విద్యుత్ వంటి వనరులను పొదుపుగా వినియోగించుకునే విధానాలపై రైతుల్లో అవగాహన పెంపొందించడం ద్వారా ఎల్‌నినో ప్రభావంతో ఎదురయ్యే సవాళ్లను ఎదుర్కొనేందుకు ముందస్తు సన్నద్ధత సాధ్యమవుతుందని ఆయన పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో ఆర్ఆర్ జోన్ చీఫ్ ఇంజినీర్ ఎల్. గోపయ్య, రాజేంద్రనగర్ సూపరింటెండింగ్ ఇంజినీర్ రవి ప్రసాద్, రాజేంద్రనగర్ డివిజనల్ ఇంజినీర్ శ్రీ రత్నాకర్ రావు, ఏడీఈ సత్యనారాయణ, ఏఈ దుర్గాప్రసాద్‌తో పాటు ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఎల్‌నినో సమయంలో రైతులకు విద్యుత్ సరఫరా నిర్వహణకు శాటిలైట్ డేటా వినియోగంపై చర్చ

హైదరాబాద్, అక్టోబర్ 27, జన తెలంగాణ



టీజీఎస్‌పీడీసీఎల్ సీఎండీ జితేశ్ వి. పటేల్ అక్టోబర్ 27న హైదరాబాద్‌లోని నేషనల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్ (చీ=ూజ)ను సందర్శించారు. ఎల్‌నినో ప్రభావం నేపథ్యంలో రైతులకు విద్యుత్ డిమాండ్‌కు అనుగుణంగా సమర్థవంతమైన విద్యుత్ సరఫరా నిర్వహణకు ఉపగ్రహ ఆధారిత సమాచారాన్ని వినియోగించుకునే అంశంపై చీ=ూజ శాస్త్రవేత్తలు, ఉన్నతాధికారులతో సమావేశం నిర్వహించారు.

చీ=ూజ విశిష్ట శాస్త్రవేత్త, సమగ్ర అధిపతి డాక్టర్ ప్రకాశ్ చౌహాన్ ఆహ్వానం మేరకు జరిగిన ఈ సమావేశంలో మండలాల వారీగా పంటల పరిస్థితి, పంటలకు నీటి అవసరాలు, భూగర్భ జలాల సమాచారం, ఇతర ఉపగ్రహ చిత్రాల ద్వారా లభించే వివరాలను విద్యుత్ శాఖ అవసరాలకు అనుగుణంగా వినియోగించుకునే అంశాలపై చర్చించారు. ఈ సమాచారంతో వ్యవసాయ విద్యుత్ డిమాండ్‌ను ముందుగానే అంచనా వేసి, రైతులకు మెరుగైన విద్యుత్ సరఫరా అందించేందుకు అవసరమైన ప్రణాళికలను రూపొందించవచ్చని వివరించారు.

ఈ సమావేశంలో చీ=ూజ డిప్యూటీ డైరెక్టర్ దుర్గారావు, వి.ఎం. చౌదరి (జీడీ), ఏఎస్‌డీజీ (వ్యవసాయం), ఏరియల్ సర్వే డిప్యూటీ డైరెక్టర్ చంద్రశేఖర్‌తో పాటు ఇతర అధికారులు పాల్గొన్నారు.

టీజీఎస్‌పీడీసీఎల్ తరఫున సీఎండీ జితేశ్ వి. పటేల్‌తో పాటు మెట్రో జోన్ చీఫ్ ఇంజినీర్ కర్ణాకర్ బాబు, సికింద్రాబాద్ సూపరింటెండింగ్ ఇంజినీర్ టి. వేణుగోపాల్, బోయిన్‌పల్లి డివిజనల్ ఇంజినీర్ బి. సోమశేఖర్, ఆర్ఆర్ నగర్ అసిస్టెంట్ డివిజనల్ ఇంజినీర్ బి. సతీష్ బాబు, బోయిన్‌పల్లి టెక్నికల్ అసిస్టెంట్ ఇంజినీర్ టి. రవి పాల్గొన్నారు.

ఉపగ్రహ సమాచారం, భూగర్భ జలాల వివరాలను విద్యుత్ వినియోగ డేటాతో సమన్వయం చేయడం ద్వారా వ్యవసాయ విద్యుత్ అవసరాలను మెరుగ్గా అంచనా వేసి, మారుతున్న వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా విద్యుత్ సరఫరాను సమర్థవంతంగా నిర్వహించేందుకు ఈ సమావేశం దోహదపడనుంది.

కూకట్‌పల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల అభివృద్ధికి కృషి చేస్తా:

బండి రమేష్

కూకట్‌పల్లి అక్టోబర్ 27 జన తెలంగాణ

విద్యార్థులకు మెరుగైన వసతుల కల్పనకు బసంతి ఫౌండేషన్ సహకారం

కూకట్‌పల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు లితెలంగాణ రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ చైర్మన్, టీపీసీసీ ఉపాధ్యక్షులు, కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి బండి రమేష్ చొరవ తీసుకున్నారు.

కూకట్‌పల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ వెంకటయ్య కళాశాలలో సీలింగ్ ఫ్యాన్లు, ఫర్నిచర్ కొరతతో పాటు పాత భవనం కారణంగా విద్యార్థులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను బండి రమేష్ గారి దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై వెంటనే స్పందించిన ఆయన, విద్యార్థులకు అవసరమైన సౌకర్యాలు కల్పించేందుకు బసంతి ఫౌండేషన్ చైర్మన్ అజయ్ గారితో మాట్లాడి, కళాశాలకు సీలింగ్ ఫ్యాన్లు, ఫర్నిచర్‌తో పాటు విద్యార్థుల కోసం 1,500 గ్లాస్ వాటర్ బాటిళ్లు అందించేలా చొరవ తీసుకున్నారు.

ఈ సంర్భంగా లిబండి రమేష్ మాట్లాడుతూ, తన విజ్ఞప్తికి వెంటనే స్పందించి విద్యార్థుల అవసరాలకు సహకారం అందించిన బసంతి ఫౌండేషన్ చైర్మన్ శ్రీ అజయ్ గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాల ద్వారా మరింత మంది విద్యార్థులకు అండగా నిలవాలని ఆకాంక్షించారు.

కూకట్‌ల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల భవనం పాతదై



శిథిలావస్థకు చేరుకోవడంతో విద్యార్థులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, కళాశాలలో ప్రవేశాల కోసం వేలాది మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకుంటున్నప్పటికీ, ప్రస్తుతం సుమారు 1,500 మంది విద్యార్థులకు మాత్రమే అడ్మిషన్లు కల్పించే పరిస్థితి ఉందని ప్రిన్సిపాల్ శ్రీ వెంకటయ్య గారు తన దృష్టికి తీసుకువచ్చినట్లు తెలిపారు.

విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించడం, విద్యాసంస్థలను బలోపేతం చేయడం, మరింత మంది విద్యార్థులకు విద్యావకాశాలు కల్పించడం లక్ష్యంగా కళాశాల స్థల సమస్యను ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి గారి దృష్టికి తీసుకెళ్తానని బండి రమేష్ గారు తెలిపారు. నూతన ప్రభుత్వ జూనియర్ కళాశాల నిర్మాణానికి అవసరమైన చర్యలు చేపట్టడంతో పాటు, ప్రభుత్వ సహకారంతో పాటు స్వచ్ఛంద సంస్థలు, దాతల సహకారం తీసుకునే అవకాశాలపై కూడా కృషి చేస్తానని పేర్కొన్నారు.

విద్యార్థుల భవిష్యత్తుకు విద్యే పునాది అని పేర్కొన్న బండి రమేష్ గారు, ప్రతి ఒక్కరికీ నాణ్యమైన విద్య అందుబాటులో ఉండాలన్నదే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. కూకట్‌పల్లి నియోజకవర్గంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇంటిగ్రేటెడ్ స్కూల్‌ను మంజూరు చేసిన విషయాన్ని ఈ సందర్భంగా ప్రస్తావించారు.

ఈ కార్యక్రమంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల లెక్చరర్లు, సిబ్బంది, విద్యార్థులతో పాటు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు తూము వేణు, చున్ను పాషా, సప్పిడి భాస్కర్, తూము సంతోష్, శంకర్, రఘు, పుష్పారెడ్డి, జ్యోతి, సోను, రమణ, నళినీకాంత్, వాసు, హుస్సేన్, బాలరాజు, అక్బర్, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

డిజిపి కార్యాలయంలో రక్తదాన శిబిరంను ప్రారంభించిన డిజిపి సి. వి.ఆనంద్

హైదరాబాద్, అక్టోబరు 27: జన తెలంగాణ



పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా డిజిపి కార్యాలయంలో మంగళవారం రక్తదాన శిబిరాన్ని డిజిపి సి.వి. ఆనంద్ ప్రారంభించారు. అక్టోబరు 21 నుంచి 31 వరకు నిర్వహిస్తున్న ఈ పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా పోలీసు శాఖ ఆధ్వర్యంలో రక్తదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.ప్రజల ప్రాణాలు, ఆస్తుల రక్షణ కోసం నిరంతరం శ్రమించే పోలీసులు.. అత్యవసర సమయాల్లో రక్తదానం ద్వారా కూడా ప్రాణదాతలుగా నిలుస్తున్నారని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ప్రజా భద్రతతో పాటు ఆపదలో ఉన్నవారికి అండగా నిలవడం పోలీసుల సామాజిక బాధ్యతకు నిదర్శనమన్నారు.కార్యక్రమంలో డిజి లా ండ ఆర్డర్ మహేశ్ భగవత్, ఎడిజి అకున్ సబర్వాల్, మల్టీ జోన్ ××, ఐజి షానవాజ్ ఖాసీం, రెడ్‌క్రాస్ సొసైటీ డైరెక్టర్ పిచ్చిరెడ్డి తో పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

RNI NO. TELTEL/2014/61071
జన తెలంగాణ
తెలుగు దిన పత్రిక
బుధవారం అక్టోబర్ 28, 2026

భారత జనాభా గణన 2027 -- రెండవ దశ:

+ఎవీజ (సర్కిళ్లు 31 నుండి 60 వరకు) పరిధిలోని ఛార్జ్ అధికారులు అదనపు ఛార్జ్ అధికారులకు జనాభా గణనపై శిక్షణ

హైదరాబాద్, 27 అక్టోబర్ జన తెలంగాణ

భారత జనాభా గణన 2027'లో భాగంగా, రెండవ దశ అయిన 'జనాభా గణన' (్రాశీజూబశ్రీఖ్ఱశీఅ జుఅబఎవతీఖ్ఱశీఅ – ్రాజు) ప్రక్రియపై గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (+ఎవీజ) పరిధిలోని 31 నుండి 60 సర్కిళ్ల ఛార్జ్ అధికారులు అదనపు ఛార్జ్ అధికారులకు శిక్షణ కార్యక్రమం ఈరోజు ప్రారంభమైంది.

తెలంగాణ రాష్ట్ర జనాభా గణన కార్యకలాపాల డైరెక్టర్ శ్రీమతి భారతి హోల్లికేరి (ఖూూ) మరియు +ఎవీజ అదనపు కమిషనర్ బి. సంతోష్ కుమార్ (ఖూూ) ఈ శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు పాల్గొన్న అధికారులకు జనాభా గణనను సమర్థవంతంగా నిర్వహించేందుకు అవసరమైన మార్గదర్శకాలను, ప్రత్యేక సూచనలను అందించారు.

ఈ శిక్షణ కార్యక్రమంలో, 'జనాభా గణన 2027' యొక్క ప్రాముఖ్యతను, అలాగే జనాభా గణనను విజయవంతంగా నిర్వహించడానికి అనుసరించాల్సిన పద్ధతులను అధికారులకు వివరించారు. ఇందులో భాగంగా 'ఎన్యుమరేషన్ బ్లాకుల' (జుఅబఎవతీఖ్ఱశీఅ దీశ్రీశీఎఎం – జుదీం) ఏర్పాటు, సంక్షిప్త గృహ జాబితాల (ఖూఎతీఅఎస్ట్రవఎ ఎశీబంవ ఖాఱర్ం) తయారీ, మరియు 'సెన్సస్ మేనేజ్‌మెంట్ అండ్ మానిటరింగ్ సిస్టమ్'



(జవీమీ) పోర్టల్‌లోని వివిధ సౌకర్యాలు, మాడ్యూళ్ల పనితీరుపై సమగ్ర శిక్షణ ఇచ్చారు.

అంతేకాకుండా, క్షేత్రస్థాయిలో గణన సిబ్బంది (జుఅబఎవతీఖ్ఱశీతీం) పర్యవేక్షకులు (్రాబజూవతీజఅంశీతీం) ఉపయోగించాల్సిన 'జనాభా గణన మొబైల్ అప్లికేషన్' పనితీరుపై శిక్షణ అందించారు. ఇందులో భాగంగా, జనాభా గణన సమయంలో 1 నుండి 40 వరకు ఉన్న ప్రశ్నలకు సమాధానాలను ఎలా సేకరించాలి మరియు ఎలా నమోదు చేయాలనే అంశాలపై అవగాహన కల్పించారు. ప్రజలు స్వయంగా ఆన్‌లైన్ పోర్టల్ ద్వారా తమ వివరాలను నమోదు చేసుకునే 'సెల్ఫ్–ఎన్యుమరేషన్' (్రావశ్రీట–జుఅబఎవతీఖ్ఱశీఅ) ప్రక్రియ గురించి కూడా వివరంగా తెలియజేశారు.

వీటితో పాటు, క్షేత్రస్థాయి సిబ్బందికి శిక్షణను ఎలా అందించాలి, ప్రచార అవగాహన కార్యక్రమాలను ఎలా నిర్వహించాలి, మరియు జనాభా గణనను సమర్థవంతంగా అమలు చేయడానికి అవసరమైన ఇతర కార్యాచరణ అంశాలపై కూడా ఈ శిక్షణలో చర్చించారు.

ఈ శిక్షణ కార్యక్రమాలను తెలంగాణ రాష్ట్ర జనాభా గణన కార్యాలయానికి చెందిన జాయింట్ డైరెక్టర్ నేషనల్ ట్రైనర్ వి. శ్రీకాంత్, మరియు స్టాటిస్టికల్ ఆఫీసర్ శివ రాజు నిర్వహించారు. పాల్గొన్నవారిని ఉద్దేశించి మాట్లాడుతూ, తెలంగాణ జనగణన కార్యకలాపాల డైరెక్టర్ మరియు జీహెచ్ఎంసీ అదనపు కమిషనర్, జనగణన 2027 ఒక ముఖ్యమైన జాతీయ కార్యక్రమమని నొక్కిచెప్పారు. అధికారులు తమ బాధ్యతలను అత్యంత తీవ్రత, కచ్చితత్వం మరియు నిబద్ధతతో నిర్వర్తించాలని వారు సూచించారు. ఉన్నత ప్రమాణాల డేటా నాణ్యతను పాటిస్తూ, నిర్దేశించిన కాలవ్యవధిలోగా అన్ని సన్నాహక మరియు క్షేత్రస్థాయి కార్యకలాపాలను పూర్తి చేయాల్సిన అవసరాన్ని వారు నొక్కిచెప్పారు.

నిర్దేశించిన జనగణన విధానాల ప్రకారం అవసరమైన ప్రతి కుటుంబం, గృహం, జనగణన గృహం మరియు భవనాన్ని కలుపుకొని, ఎటువంటి లోపం లేదా పునరావృతం లేకుండా, జనాభా గణనను సమగ్రంగా మరియు కచ్చితంగా నిర్వహించేలా చూడాలని వారు పాల్గొన్నవారికి మరింతగా సూచించారు.

నైనీ బొగ్గు రవాణా మార్గాల నిర్మాణానికి సహకారం అందించండి

అంగూల్ జిల్లా కలెక్టర్‌ను కోరిన సింగరేణి సీఎండీ డాక్టర్ బుద్ధప్రకాష్ జ్యోతి

40 మంది ప్రాజెక్టు ప్రభావిత నిర్వాసితుల కోసం ఆర్ అండ్ ఆర్ కేంద్రానికి స్థలం కేటాయించాలని విజ్ఞప్తి

ఒడిశాలో సింగరేణి కార్యాలయం, ఉద్యోగుల కాలనీ ఏర్పాటుకు స్థలం కేటాయించాలని ప్రతిపాదన

సింగరేణికి సంపూర్ణ సహకారం అందిస్తామని హామీ ఇచ్చిన జిల్లా కలెక్టర్

సింగరేణి భవన్, అక్టోబరు 27, జన తెలంగాణ

సింగరేణి సంస్థ ఒడిశా రాష్ట్రంలో తమ నైనీ బొగ్గు గని సమీపంలో నిర్మించ తలపెట్టిన సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రం, నైనీ నిర్వాసితులకు ఉద్దేశించిన ఆర్ అండ్ ఆర్ కాలనీ, బొగ్గు రవాణాకు అవసరమైన రోడ్ల నిర్మాణానికి అవసరమైన స్థలాల కేటాయింపు వంటి అంశాలపై అంగూల్ జిల్లా కలెక్టర్ శ్రీ మహ్మద్ అబ్దాల్ అక్తార్ తో సింగరేణి సంస్థ సీఎండీ డాక్టర్ బుద్ధప్రకాష్ జ్యోతి మంగళవారం ప్రత్యేకించి సమావేశం అయ్యారు. అంశాల వారీగా చర్చించి తగిన సహకారం అందించాల్సిందిగా కోరారు. దీనికి జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందించారు.

ఈ సమావేశంలో ఛైర్మన్ తో పాటు సింగరేణి డైరెక్టర్లు గౌతమ్ పోట్రు, ఎల్. వి సూర్యనారాయణ, ఈడీ(కోల్ మూవ్ మెంట్) బి.వెంకన్న, జనరల్ మేనేజర్ (కోఆర్డినేషన్) టి. శ్రీనివాస్ ఇంకా ఇతర అధికారులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో పలు నిర్మాణాలకు అవసరమైన స్థల సేకరణ, అనుమతులు వంటి విషయాలపై సుదీర్ఘంగా చర్చించారు.

నైనీ బొగ్గు గని వల్ల నిర్వాసితులైన 40 కుటుంబాలకు ఆర్ అండ్ ఆర్ (=ఉ=) కాలనీ నిర్మాణం కోసం తగిన స్థలాన్ని



మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ ను సింగరేణి ఛైర్మన్ కోరారు. అలాగే త్వరలోనే రిహాబిలిటేషన్ అండ్ పెరిఫెరి అడ్వైజరీ కమిటీ (ఛాణూజ) సమావేశాన్ని ఏర్పాటు చేసి ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ అమలు, కాలనీ నిర్మాణానికి భూసేకరణ, పునరావాసం ప్యాకేజీలు మొదలైన సమస్యలపై నిర్ణయాలు తీసుకోవాలని కోరారు.

సింగరేణి సంస్థ నైనీ బొగ్గు గనికి అనుబంధంగా సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రాన్ని అక్కడ ఏర్పాటు చేయాలని యోచిస్తోందని, దీనికి సంబంధించి తుకుడా జరపడా గ్రామాలకు చెందిన స్థలం అనుకూలమైనదిగా గుర్తించామని, ఈ స్థల సేకరణకు సహకారం అందించాలని కోరారు.

ప్రస్తుతం నైనీ బ్లాక్ నుండి ఉత్పత్తి చేస్తున్న బొగ్గును సమీపంలో గల జరపడా రైల్వే జంక్షన్ కు రవాణా చేయడం కోసం చండీపడా–జరపడా గ్రామాల మధ్య నిర్మించ తలపెట్టిన బైపాస్ రోడ్డు నిర్మాణం కోసం సింగరేణి సంస్థ తనవంతుగా ఇప్పటికే 35 కోట్ల రూపాయలు డిపాజిట్ చేసిందని, ఈ రోడ్డు కోల్ కారిడార్ మాదిరిగా మారి ఇతర బొగ్గు ఉత్పత్తి పరిశ్రమలకు కూడా ఉపయోగపడుతుంది, కాబట్టి సంబంధిత శాఖల సహకారంతో నిర్మాణం పూర్తి చేయాలని కోరారు.

సింగరేణి సంస్థ ఒడిశాలో తన కార్యకలాపాలు విస్తరిస్తున్న నేపథ్యంలో సింగరేణి కార్యాలయ నిర్మాణానికి మరియు ఉద్యోగుల నివాస కాలనీ నిర్మాణానికి తగిన స్థలాన్ని గుర్తించి తమకు కేటాయించాలని కూడా కోరారు.

స్థానిక గ్రామాల ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా బొగ్గు రవాణా జరపడం కోసం మాఝికా బైపాస్ రోడ్డు నిర్మాణానికి సహకరించాలని, ఇప్పటికే సింగరేణి సంస్థ ఈ రోడ్డు నిర్మాణానికి అవసరమైన స్థల సేకరణ కోసం నిధులు మంజూరు చేస్తామని తెలిపారు. సింగరేణి సంస్థకు తాము అన్ని రకాలుగా సహకరిస్తామని, దేశ విద్యుత్ అవసరాల కోసం కృషి చేస్తున్న సింగరేణికి తమ సహకారం ఎప్పుడూ ఉంటుందని జిల్లా కలెక్టర్ వివరించారు.

ప్రపంచంలోనే తొలి కోల్ గ్యాసిఫికేషన్ ప్లాంట్ సందర్శన..

అంగూల్ జిల్లాలో జిందాల్ సంస్థ ఏర్పాటు చేసిన ప్రపంచంలోనే తొలి కోల్ గ్యాసిఫికేషన్ ప్లాంట్ ను సింగరేణి సీఎండీ డాక్టర్ బుద్ధప్రకాష్ జ్యోతి, సింగరేణి డైరెక్టర్లు గౌతమ్ పోట్రు, ఎల్. వి సూర్యనారాయణ, ఈడీ(కోల్ మూవ్ మెంట్) బి.వెంకన్న, జనరల్ మేనేజర్ (కోఆర్డినేషన్) టి. శ్రీనివాస్ సందర్శించారు. ఈ ప్లాంట్ లో దేశీయ బొగ్గు తో గ్యాస్ ఉత్పత్తి చేస్తూ దాన్ని జిందాల్ స్టీల్ కోసం వినియోగిస్తున్న విధానాన్ని తెలుసుకున్నారు. సింగరేణిలో మూతపడిన భూ గర్భ గనుల నుంచి కోల్ గ్యాసిఫికేషన్ కు ఉన్న అవకాశాలు, సాధ్యాసాధ్యాలు, కేంద్ర ప్రభుత్వ రాయితీలు తదితర అంశాలపై నిపుణులతో చర్చించారు. ఈ జిందాల్ ప్లాంట్ కు సింగరేణి నైనీ గని నుంచి కూడా కొంత బొగ్గు రవాణా అవుతోండటం విశేషం. ఈ సమావేశంలో ఇంకా నైనీ గని జనరల్ మేనేజర్ బైద్య, ఇతర అధికారులు పాల్గొన్నారు.

తుఫాన్‌పై అప్రమత్తం.. ప్రజల ప్రాణ రక్షణే ప్రభుత్వ లక్ష్యం!

290 తుఫాన్ షెల్టర్లు ఏర్పాటు.. 84,396 మందికి సురక్షిత ఆశ్రయం

శ్రీకాకుళం నుంచి బాపట్ల వరకు ప్రభావం.. తీరప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వెల్లడి

తుఫాన్ ప్రభావంతో ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా రాష్ట్ర ప్రభుత్వం అన్ని ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటోందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వెల్లడించారు. ప్రజల ప్రాణాలను కాపాడటమే తమ ప్రభుత్వ ప్రథమ ప్రాధాన్యమని స్పష్టం చేశారు. ఎన్నికల పనుల్లో బిజీగా ఉన్నప్పటికీ తుఫాన్ సన్నద్ధతపై నిరంతరం సమీక్షలు నిర్వహిస్తున్నామని తెలిపారు. తుఫాన్ రెడ్ కేటగిరీలో ఉన్నప్పటికీ ప్రజలు భయాందోళనలకు గురికాకుండా అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

తుఫాన్ సన్నద్ధతపై నిర్వహించిన మీడియా సమావేశంలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ, శ్రీకాకుళం నుంచి బాపట్ల వరకు తుఫాన్ ప్రభావం ఉండే అవకాశం ఉందన్నారు. పశ్చిమగోదావరి, కృష్ణా జిల్లాల నుంచి ఉత్తరాంధ్ర వరకు భారీ వర్షాలు, బలమైన గాలుల తీవ్రత ఎక్కువగా ఉండవచ్చని అంచనా వేశారు. కాకినాడ సమీపంలోని యానాం వద్ద తుఫాన్ తీరం దాటే అవకాశం ఉందని వివరించారు. ఉత్తరాంధ్రలో ఇప్పటికే వర్షాలు ప్రారంభమయ్యాయని, రాత్రి నుంచి మరుసటి రోజు వరకు తీరప్రాంతాల్లో వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని తెలిపారు.

భారీ వర్షాలపై హెచ్చరికలు

కోనసీమ, ఏలూరు, పశ్చిమగోదావరి, మన్యం, విజయనగరం, శ్రీకాకుళం, కాకినాడ తదితర ప్రాంతాల్లో తుఫాన్ ప్రభావం తీవ్రంగా ఉండవచ్చని ముఖ్యమంత్రి తెలిపారు. కొన్ని ప్రాంతాల్లో అతిభారీ వర్షాలు కురిసే సూచనలు ఉన్నాయని పేర్కొన్నారు. శ్రీకాకుళంలో 30 సెంటీమీటర్లు, పశ్చిమగోదావరిలో 28 సెంటీమీటర్లు, విశాఖపట్నంలో 23 సెంటీమీటర్ల మేర వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని అంచనా వివరించారు. అనేక ప్రాంతాల్లో 10 సెంటీమీటర్లకు పైగా వర్షం కురిసే ప్రమాదం ఉందన్నారు. తీరప్రాంత జిల్లాల్లో సముద్రపు నీరు లోతట్టు ప్రాంతాల్లోకి చొచ్చుకొచ్చే అవకాశం ఉందని హెచ్చరించారు. నాగావళి, వంశధార నదులకు వరదలు వచ్చే ప్రమాదం ఉందని, వాగులు, వంకల్లో నీటి ప్రవాహాలను నిరంతరం పర్యవేక్షిస్తున్నామని చెప్పారు. చెరువులకు గండ్లు పడితే వెంటనే మరమ్మతులు చేపట్టేలా చర్యలు సిద్ధం చేశామన్నారు.

84 వేల మందికి సురక్షిత ఆశ్రయం

తుఫాన్ ముప్పును దృష్టిలో పెట్టుకుని రాష్ట్రవ్యాప్తంగా 290



తుఫాన్ షెల్టర్లను ఏర్పాటు చేసినట్లు చంద్రబాబు వెల్లడించారు. ఇప్పటివరకు 84,396 మందిని సురక్షిత ప్రాంతాలకు తరలించినట్లు తెలిపారు. సముద్ర తీర గ్రామాలు, లంకలు, లోతట్టు ప్రాంతాల్లో నివసించే ప్రజలు తుఫాన్ షెల్టర్లకు వెళ్లాలని విజ్ఞప్తి చేశారు. అత్యవసర పరిస్థితులు మినహా ప్రయాణాలు రద్దు చేసుకుని ఇళ్లలో లేదా సురక్షిత ప్రాంతాల్లో ఉండాలని సూచించారు. రాష్ట్ర, జిల్లా స్థాయిలో కంట్రోల్ రూమ్‌లు 24 గంటల పాటు పనిచేస్తున్నాయని, ప్రతి గంటకు తుఫాన్ హెచ్చరికల బులెటిన్లు జారీ చేస్తున్నామని తెలిపారు. ప్రభావం ఎక్కువగా ఉండే ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించినట్లు పేర్కొన్నారు. తుఫాన్ తీవ్రతను అంచనా వేస్తూ కలెక్టర్లతో క్షేత్రస్థాయిలో నిరంతరం సమీక్షలు నిర్వహిస్తామని చెప్పారు.

మత్స్యకారులు, గర్భిణుల భద్రతకు ప్రత్యేక చర్యలు

సముద్రంలో ఉన్న మత్స్యకారులకు చెందిన 30 వేలకుపైగా బోట్లను వెనక్కి రప్పించినట్లు ముఖ్యమంత్రి తెలిపారు. గోపాల్‌పూర్‌లో ఏపీకి చెందిన 93 బోట్లు, వాటి సిబ్బంది సురక్షితంగా ఉన్నారని వెల్లడించారు. అత్యవసర వైద్య సేవల కోసం 1,316 అంబులెన్సులను సిద్ధం చేశామని, సుమారు 5 వేల మంది గర్భిణులను ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, సామాజిక ఆరోగ్య కేంద్రాలు, సమీప ఆస్పత్రులకు తరలించినట్లు చెప్పారు. తాగునీటి సరఫరాకు ట్యాంకర్లు, జనరేటర్లను సిద్ధం చేశామని, విద్యుత్ అంతరాయాలను వెంటనే పునరుద్ధరించేందుకు 8,400 మంది సిబ్బందిని అందుబాటులో ఉంచామని వివరించారు. తుఫాన్ కారణంగా సుమారు 15 వేల విద్యుత్ స్తంభాలు పడిపోయే అవకాశం ఉందని అంచనా వేసి, అందుకు అనుగుణంగా ముందస్తు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు.

పంట నష్టంపై అంచనా.. డ్రోన్లతో సహాయక చర్యలు

తుఫాన్ కారణంగా సుమారు 7.16 లక్షల హెక్టార్ల వ్యవసాయ పంటలు, 16 లక్షల హెక్టార్ల ఉద్యాన పంటలు ప్రభావితమయ్యే అవకాశం ఉందని ముఖ్యమంత్రి తెలిపారు. నష్టాన్ని తగ్గించేందుకు సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తున్నామని చెప్పారు. ముంపు గ్రామాలకు ఆహారం, ఔషధాలు చేరవేసేందుకు డ్రోన్లను ఉపయోగించేలా ఏర్పాట్లు చేసినట్లు వెల్లడించారు. అంగన్‌వాడీల ద్వారా పిల్లలు, బాలింతలకు అవసరమైన సరుకులు అందించడంతో పాటు, రేషన్ సరఫరాకు కూడా చర్యలు తీసుకున్నామని తెలిపారు. క్యాచ్‌మెంట్ ప్రాంతాల్లో కురిసే వర్షపు నీటిని రిజర్వాయర్లలో నిల్వ చేసుకునేలా ప్రణాళికలు రూపొందించినట్లు వివరించారు.

గత అనుభవాలతో ముందస్తు కార్యాచరణ

గతంలో బుడమేరు వరదల సమయంలో విజయవాడ కలెక్టరేట్‌లోనే ఉండి సహాయక చర్యలను పర్యవేక్షించిన విషయాన్ని చంద్రబాబు గుర్తుచేశారు. ఆ సమయంలో ప్రజలు సుమారు రూ.500 కోట్ల మేర విరాళాలు అందించారని తెలిపారు. ప్రస్తుతం కూడా తుఫాన్ ప్రభావాన్ని ముందుగానే అంచనా వేసి, నష్టాన్ని సాధ్యమైనంత వరకు తగ్గించేందుకు చర్యలు చేపట్టామని చెప్పారు.

ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలతో పాటు నౌకాదళం, కోస్ట్‌గార్డులను అప్రమత్తం చేసినట్లు వెల్లడించారు. హుద్‌హుద్ తుఫాన్‌తో పోలిస్తే ప్రస్తుత తుఫాన్ తీవ్రత తక్కువగా ఉండవచ్చని అంచనా వేస్తున్నప్పటికీ, ప్రజలు నిర్లక్ష్యం చేయకూడదని సూచించారు.

ప్రజలకు ముఖ్యమంత్రి విజ్ఞప్తి:

తీరప్రాంత, లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. వరద నీటి ప్రవాహాల వైపు వెళ్లకూడదు. అధికారుల సూచనలను తప్పనిసరిగా పాటించాలి. ప్రాణ, ఆస్తి నష్టాన్ని వీలైనంత తగ్గించడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని చంద్రబాబు స్పష్టం చేశారు.

ఆర్ఎస్ఎస్ ప్రముఖ్ సుధాకర్ కుటుంబాన్ని పరామర్శించిన కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్



పెద్దపల్లి అక్టోబర్ 27: జన తెలంగాణ

పెద్దపల్లి పట్టణం సుభాష్ నగర్‌కు చెందిన కుమ్మరికుంట రాజేశ్వరి ఇటీవల మృతి చెందగా ఆమె కుమారుడు

ఆర్ఎస్ఎస్ కరీనగర్ విభాగ్ సహా సంపార్క్

ప్రముఖ్ కుమ్మరికుంట సుధాకర్ కుటుంబాన్ని మంగళవారం వారి నివాసానికి కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ చేరుకుని కుటుంబ సభ్యులను పరామర్శించారు.ముందుగా మృతురాలి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు.అనంతరం ఆమె మృతి పట్ల ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని,కుటుంబ సభ్యులకు భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని ప్రార్థించారు.ఈ సందర్భంగా బాధిత కుటుంబానికి తాము,పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటామని కేంద్ర మంత్రి భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రితో పాటు ఆర్ ఎస్ ఎస్ విభాగ్ సహకార్యవ కొంపెల్లి రాజన్న,

బీజేపీ జిల్లా అధ్యక్షుడు కర్రే సంజీవరెడ్డి,నల్ల మనోహర్ రెడ్డి,పలువురు స్థానిక నాయకులు,కార్యకర్తలు మరియు శ్రేయోభిలాషులు గాయత్రి కళాశాలల అధినేత అల్లెంకి శ్రీనివాస్, భగవాన్, రాజన్న,జలపతి, మధు,శ్రీధర్,

పాల్గొన్నారు.

హైదరాబాద్ మెట్రో మెరుగైన లాస్ట్-మైల్ కనెక్టివిటీ కోసం పర్సనల్ ర్యాపిడ్ ట్రాన్సిట్ సిస్టమ్

హైదరాబాద్ లో స్టేక్‌హోల్డర్లతో వర్క్‌షాప్ నిర్వహణ



హైదరాబాద్ అక్టోబర్ 27 జన తెలంగాణ

నగర ప్రజలకు మరింత సౌకర్యవంతమైన ప్రజా రవాణా సేవలు అందించడంతో పాటు మెట్రో ప్రయాణికుల లాస్ట్–మైల్ కనెక్టివిటీని మెరుగుపరచడం ట్రాఫిక్ రద్దీని తగ్గించడం లక్ష్యంగా రవాణా వ్యవస్థను మరింత మెరుగుపరిచేందుకు చర్యలు తీసుకుంటున్నట్టు హైదరాబాద్ మెట్రో రైల్ లిమిటెడ్ (ఎవీఱా) మేనేజింగ్ డైరెక్టర్ సర్ఫరాజ్ అహ్మద్ తెలిపారు. ఈ క్రమంలో హైదరాబాద్‌లో పర్సనల్ ర్యాపిడ్ ట్రాన్సిట్ సిస్టమ్ (్రాఱూ) ను పీపీపీ విధానంలో ప్రవేశపెట్టే అంశంపై టెక్నో–ఎకనామిక్ ఫీజిబిలిటీ స్టడీ నిర్వహించినట్లు వెల్లడించారు.ఈ అధ్యయనంపై వివిధ వర్గాల అభిప్రాయాలు, సూచనలు సేకరించడానికి నేడు (మంగళవారం) హైదరాబాద్‌లో స్టేక్‌హోల్డర్ల వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ వర్క్‌షాప్‌ను హెచ్ఎంఆర్ఎల్, ఈ ప్రాజెక్టుకు కన్సల్టెంట్‌గా నియమించబడిన ఖాజూూాంంశీఎఱఖ్వం ఖాశీబ్ష్ట్రూంఱ్ఖూఓ. ఖ్ఎ. సంయుక్త నిర్వహణలో ఈ సదస్సు జరిగింది.

ఈ సందర్భంగా సర్ఫరాజ్ అహ్మద్ మాట్లాడుతూ, మెట్రో స్టేషన్లు, అధిక జనసాంద్రత ఉన్న ప్రాంతాల్లో లాస్ట్–మైల్ కనెక్టివిటీ సమస్యలకు వినూత్న, సుస్థిర పరిష్కారాలను అన్వేషించాలని ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి ఇచ్చిన ఆదేశాల మేరకు ఈ అధ్యయనం చేపట్టినట్టు చెప్పారు. ప్రతిపాదిత ్రాఱూ వ్యవస్థ విశ్వసనీయమైన, సౌకర్యవంతమైన, పర్యావరణహిత మరియు సాంకేతికత ఆధారిత రవాణా పరిష్కారంగా నిలుస్తుందని తెలిపారు. ఇది మెట్రో ప్రయాణికుల సంఖ్యను పెంచడమే కాకుండా, ప్రైవేట్ వాహనాలు, మధ్యంతర ప్రజా రవాణాపై ఆధారపడటాన్ని తగ్గించి, వేగంగా అభివృద్ధి చెందుతున్న పట్టణ ప్రాంతాల్లో ట్రాఫిక్ రద్దీని తగ్గించడంలో సహాయపడుతుందన్నారు.ఈ ప్రాజెక్టుకు సంబంధించి ప్రభుత్వ, ప్రైవేటు రంగాలకు చెందిన వివిధ స్టేక్‌హోల్డర్ల నుంచి సమగ్ర అభిప్రాయాలు సేకరిస్తున్నామని, సమీప భవిష్యత్తులో ప్రాజెక్టును ముందుకు తీసుకెళ్లేందుకు చర్యలు చేపడుతున్నామని సర్ఫరాజ్ అహ్మద్ తెలిపారు. మెట్రోలో ప్రయాణించిన అనంతరం ప్రయాణికులు తమ గమ్యస్థానాలకు సులభంగా చేరుకునేలా ఈ వ్యవస్థను రూపకల్పన చేస్తున్నట్లు వివరించారు.

ఖాజూూాంంశీఎఱఖ్వం సంస్థ అసోసియేట్ డైరెక్టర్ బి.ఎం. సెట్టి హైదరాబాద్‌కు ప్రతిపాదిత ్రాఱూ పై అధ్యయనాన్ని ప్రజెంటేషన్ రూపంలో వివరించారు. ఈ ప్రజెంటేషన్‌లో అధ్యయన నేపథ్యం, లక్ష్యాలు, వివిధ ప్రజా రవాణా వ్యవస్థలు, వాటి సామర్థ్యాల పోలికతో పాటు ్రాఱూ విశేషాలను వివరించారు. అంతేకాకుండా రెండు అధ్యయన ప్రాంతాల గురించి వివరించారు.అధ్యయన ప్రాంతం – ×: రాయదుర్గం – కూకట్‌పల్లి కారిడార్, రాయదుర్గం మరియు హైటెక్ సిటీ మెట్రో స్టేషన్లు, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ పరిసర ప్రాంతాలు.అధ్యయన ప్రాంతం – ××: రాష్ట్ర సచివాలయం, హుస్సేన్ సాగర్, బేగంపేట్, అసెంబ్లీ, సికింద్రాబాద్ వెస్ట్ మెట్రో స్టేషన్ పరిసర ప్రాంతాలు.ప్రతిపాదిత ్రాఱూ నెట్‌వర్క్, ప్రయాణికుల అంచనాలు (రిడర్షిప్ అసెస్‌మెంట్స్), ్రాఱ డిపోల కోసం గుర్తించిన స్థలాలు, అలాగే కొన్ని ప్రాంతాల్లో అలైన్‌మెంట్ అమలు సమయంలో ఎదురయ్యే సవాళ్లను కూడా ఆయన వివరించారు.

తెలంగాణ ప్రభుత్వ సలహాదారు (పట్టణ రవాణా మరియు మెట్రో) ఎన్వీఎస్ రెడ్డి ఈ ప్రాజెక్టు వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. మెట్రో స్టేషన్ల నుంచి ప్రయాణికుల గమ్యస్థానాల వరకు కనెక్టివిటీ మెరుగుపడటంలో ్రాఱూ కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు.హెచ్ఎంఆర్ఎల్ చీఫ్ ప్రాజెక్ట్ మేనేజర్ శ్రీ బి. ఆనంద్ మోహన్ కన్సల్టెంట్లతో కలిసి సమావేశాన్ని సమన్వయం చేశారు. స్టేక్‌హోల్డర్లు అడిగిన ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చి, వారి సూచనలను నమోదు చేసుకున్నారు.ఈ వర్క్‌షాప్‌లో సైబరాబాద్ ట్రాఫిక్ జాయింట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ సన్‌ప్రీత్ సింగ్, డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ రాహుల్ హెగ్డే, హెచ్ఎంఆర్ఎల్ చీఫ్ ఎలక్ట్రికల్ ఇంజనీర్ డి.వి.ఎస్. రాజు, జూజు ఎస్.కె. దాస్, చీఫ్ ఇంజనీర్ ఎస్. భాస్కర్ రెడ్డి, ఎల్ అండ్ టీ మెట్రో ఎండీ ఉ సీఈఓ కె.వి.బి. రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అలాగే ఎవీఱా, ఎవీణూ, ఎ+జూ, ఎఖమీూ, +ఎవీజ, జవీజ, ఱజూ, హైదరాబాద్ మరియు సైబరాబాద్ ట్రాఫిక్ పోలీస్, ఎ+××జ, ఎ+ఖ్రాణజూ, ఎ+ఖాజ, దక్షిణ మధ్య రైల్వే, హైదరాబాద్ కలెక్టరేట్, ×ఉజూణ వంటి ప్రభుత్వ సంస్థల ప్రతినిధులు హాజరయ్యారు. రహేజా కార్పొరేషన్, మీనాక్షి డెవలపర్స్, ఎల్ అండ్ టీ మెట్రో రైల్ హైదరాబాద్, నెక్సస్ మాల్, సాలార్‌పురియా సత్వా గ్రూప్, టెక్ మహీంద్రా, =వ్గీ కార్ప్, ×ూ ప్లానర్స్ అండ్ ఇంజినీర్లు వంటి రియల్ ఎస్టేట్, గ్లోబల్ కెపబిలిటీ సెంటర్ల ప్రతినిధులు కూడా పాల్గొన్నారు. ఐఐటీ హైదరాబాద్, ఐఐఐటీ హైదరాబాద్, ఉస్మానియా విశ్వవిద్యాలయ ప్రతినిధులు ఈ వర్క్‌షాప్‌కు

RN NO. TELTEL/2014/61071
జన తెలంగాణ
తెలుగు దిన పత్రిక

అనంతగిరి సెగ్మెంట్ కూటమి ఎంపీటీసీ అభ్యర్థిగా చిట్టం మురళి

•ఎన్నికల అధికారికి బి-ఫారం అందజేత.. ఎగువ శోభ, అనంతగిరి పంచాయతీల అభివృద్ధే లక్ష్యంగా ముందడుగు!



అరకు నియోజకవర్గంలోని అనంతగిరి మండలం అనంతగిరి సెగ్మెంట్ ఎంపీటీసీ ఎన్నికల నేపథ్యంలో, తెలుగు దేశం--బీజేపీ--జనసేన కూటమి బలపరిచిన అభ్యర్థిగా చిట్టం మురళి ఎన్నికల అధికారికి బి-ఫారం అందజేశారు. కూటమి అభ్యర్థిగా ఎన్నికల బరిలో నిలిచిన ఆయన, ప్రజాసేవే ధ్యేయంగా, గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతున్నారు.

రెండు పంచాయతీలు.. ఒకే లక్ష్యం.. సమగ్ర అభివృద్ధి!

అనంతగిరి సెగ్మెంట్ పరిధిలోని ఎగువ శోభ, అనంతగిరి పంచాయతీల ప్రజల ఆశలు, ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేయడమే తన ప్రధాన లక్ష్యమని చిట్టం మురళి పేర్కొన్నారు. రెండు పంచాయతీల ప్రజలను సమానంగా గౌరవిస్తూ, గ్రామాల మధ్య ఎలాంటి భేదాభిప్రాయాలకు తావులేకుండా, అందరినీ కలుపుకొని అభివృద్ధి దిశగా ముందుకు సాగుతాననే సంకల్పాన్ని వ్యక్తం చేశారు.

జనసేన పార్టీకి 2014 నుంచి పనిచేస్తూ, అనంతగిరి మండలంలో ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్న చిట్టం మురళి, గిరిజన ప్రాంతాల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు తెలిపారు. ఎగువ శోభ, అనంతగిరి పంచాయతీలలో తాగునీరు, రహదారులు, డ్రైనేజీ, విద్య, వైద్యం వంటి మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేయడంతో పాటు, గిరిజనుల హక్కులు, స్థానిక ప్రజల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు. ప్రజలకు అందుబాటులో ఉండే నాయకుడిగా.. "నా ఆశయం ప్రజాసేవ... నా లక్ష్యం గ్రామాభివృద్ధి!" అనే నినాదంతో ప్రజల ముందుకు వస్తున్న చిట్టం మురళి, తాను ఏ ఒక్క గ్రామానికో, ఏ ఒక్క వర్గానికో పరిమితమైన నాయకుడిని కాదని, రెండు పంచాయతీల ప్రజలకు అందుబాటులో ఉండే వ్యక్తిగా పనిచేయాలనుకుంటున్నట్లు తెలిపారు. ఎన్నికల సమయంలో మాత్రమే కాకుండా, ఎన్నికల అనంతరం కూడా ప్రజల మధ్య ఉంటూ, వారి కష్టసుఖాల్లో భాగస్వామిగా నిలవాలని, ప్రజలు తన దృష్టికి తీసుకువచ్చే సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తాననే నిబద్ధతను వ్యక్తం చేశారు. రెండు పంచాయతీల ప్రజల ఆశీర్వాదమే తన బలం!

తెలుగు దేశం--బీజేపీ--జనసేన కూటమి మద్దతుతో ఎన్నికల బరిలోకి దిగిన చిట్టం మురళి అభ్యర్థిత్వం అనంతగిరి సెగ్మెంట్‌లో ప్రాధాన్యత సంతరించుకుంది. ఎగువ శోభ, అనంతగిరి పంచాయతీల ప్రజల ఆదరాభిమానాలు, ఆశీర్వాదాలతో విజయం సాధించి, రెండు పంచాయతీల అభివృద్ధికి కృషి చేయాలని ఆయన ఆకాంక్షిస్తున్నారు.

"రెండు పంచాయతీలు నా కుటుంబం.. ప్రజలందరూ నా ఆత్మీయులు.. గ్రామాల అభివృద్ధే నా బాధ్యత. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ, అందరినీ కలుపుకొని ముందుకు సాగడమే నా సంకల్పం" అని చిట్టం మురళి పేర్కొన్నారు.

ప్రజాసేవే ధ్యేయం.. సమగ్ర అభివృద్ధే లక్ష్యం.. ఎగువ శోభ, అనంతగిరి పంచాయతీల ప్రజల నమ్మకమే తన బలమని చిట్టం మురళి స్పష్టం చేశారు.

నియోజకవర్గ ప్రజలంతా అప్రమత్తంగా ఉండండి

అర్నాబ్ తుఫాన్ హెచ్చరికలపై జాగ్రత్తలు అవసరం ఎమ్మెల్యే అంజిబాబు



అర్నాబ్ తుఫాన్ తీవ్రత పట్ల ప్రజలు, అధికారులు అందరూ అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) అన్నారు. భారీ వర్షాలు, తీవ్రమైన పెనుగాలులు వీచే అవకాశం ఉన్న దృష్ట్యా శిథిల భవనాలు, రేకుల షెడ్లలో ఉండేవారిని అప్రమత్తం చేయాలని, రెవెన్యూ, పోలీసు, విద్యుత్తు, విపత్తు నిర్వహణ, వ్యవసాయం, జలవనరుల శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలన్నారు. తుఫాను బుధవారం తీరం దాటినా భారీ వర్షాలు మరో రోజు కొనసాగే అవకాశం ఉందనే వాతావరణ శాఖ నివేదికల చెబుతున్నాయన్నారు. ప్రజలు కూడా అధికారులకు సహకరించాలని, తుఫాను తీవ్రంగా ఉన్న సమయంలో, భారీ వర్షాల సమయంలో ఇళ్ల నుంచి బయటకు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఎమ్మెల్యే అంజిబాబు విజ్ఞప్తి చేశారు. ?అత్యవసర సమయంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ తోపాటు, ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంను సంప్రదించాలని ఎమ్మెల్యే అంజిబాబు అన్నారు.

2024 ఎన్నికలకు మించి సర్వేపల్లిలో టీడీపీలోకి చేరికలు

సర్వేపల్లి తోటపల్లి గూడూరు
మండలం మల్లికార్జునపురానికి చెందిన 36 కుటుంబాలు వైసీపీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరికలి
అల్లీపురంలో జరిగిన కార్యక్రమంలో వారికి కండువాలు కప్పి ఆత్మీయ ఆహ్వానం పలికిన సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి
సోమిరెడ్డి మాట్లాడుతూ
మల్లికార్జునపురం
నా దత్తత గ్రామం..ప్రస్తుతం ఆ గ్రామ బాధ్యతలను ఎస్సీఐఎల్ కంపెనీ చేపట్టిందనీ
మా ఆధ్వర్యంలో పెద్దఎత్తున జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమం చూసి ఆకర్షితులై టీడీపీలో చేరిన 36 దళిత, గిరిజన కుటుంబాలకు ఆత్మీయ స్వాగతం పలుకుతున్నా
గ్రామస్తుల కోసం ఒక్కొక్కటి రూ.30 లక్షలకు పైగా విలువజేసే రెండు మినరల్ వాటర్ ప్లాంట్లు ఏర్పాటు చేయించాననీ
280 కుటుంబాలకు కంపెనీ నిత్యజీవితంలో ఉపయోగపడే వస్తువులతో కూడిన వెల్ కం కిట్లు అందజేసిందనీ
30 కుటుంబాలకు గొర్రెలు, మరో 30 కుటుంబాలకు మేకలు అందజేశారు.రెండో విడతలో మిగిలిన కుటుంబాలకు కూడా అందజేయనున్నారనీ
పెరటి తోటల పెంపకాన్ని ప్రోత్సహిస్తున్నారు. ఆర్థికాభివృద్ధి సాధించేదిశగా సహకారం అందిస్తున్నారు
గిరిజనులు, దళితులు ఎక్కువగా ఉండే గ్రామం మని
ప్రభుత్వ నిధులకు అదనంగా ఖర్చు చేసి పేదలకు ప్రత్యేక



పర్యవేక్షణతో నాణ్యతతో కూడిన ఇళ్లు కట్టించామని
నియోజకవర్గా వ్యాప్తంగా గిరిజనులు, దళితుల అభ్యున్నతిపై ప్రత్యేక దృష్టి పెట్టాం
నిత్యం టీడీపీలో చేరికలు జరుగుతుండటం చాలా సంతోషంగా ఉందనీ
2024 ఎన్నికలకు మించి చేరికలు కొనసాగుతున్నాయి...పొదలకూరు మండలంలోనూ మొదటి సారి టీడీపీకి విశేష స్పందన లభిస్తుంది
ప్రజలందరి మద్దతుతో స్థానిక సంస్థల ఎన్నికల్లో భారీ విజయాలు సాధించబోతున్నాం
కూటమి ప్రభుత్వంలో చరిత్రలో నిలిచిపోయేలా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు కొనసాగుతున్నాయనీ తెలిపారు

డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తీసుకున్న నిర్ణయాలు పంచాయతీలు, మండల పరిషత్, జిల్లాపరిషత్ లకు వరంగా మారాయి
ఆర్థిక సంఘం నిధులతో పాటు స్థానిక సంస్థలకు వచ్చే ఏ నిధులు డైవర్ట్ కాకూడదని, ప్రతి రూపాయి పల్లెల బాగుకే ఉపయోగపడాలని నిర్ణయం తీసుకున్నారు
విద్యారంగంలో నారా లోకేష్ విశేష మార్పులు తెస్తున్నారు...ఒక కుటుంబంలో ఎంత మంది బిడ్డలు చదువుకుంటే అందరికీ తల్లికి వందనం పథకం వర్తింపజేస్తున్నారు
ఆడపడుచులకు స్త్రీశక్తి పథకంతో ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, దీపం పథకంతో ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు అందుతున్నాయి
అన్నదాత సుఖీభవ పథకంలో కేంద్ర ప్రభుత్వ రూ.6 వేలకు రాష్ట్ర ప్రభుత్వం రూ.14 వేలు కలిపి ఏడాదికి రూ.20 వేలు రైతులకు అందిస్తోంది
సర్వేపల్లి అభివృద్ధికి కేంద్ర, రాష్ట్ర నిధులతో పాటు సీఎస్ఆర్ ఫండ్ ను సద్వినియోగం చేసుకుంటున్నాం..
టీడీపీలో చేరిన వారిలో కత్తి శ్రీను, పచ్చా రాజేష్, గంధళ్ల ఇంద్ర, కత్తి శివకృష్ణ, చలంచర్ల వెంకటరమణయ్య, కవరగిరి శ్రీను, తుపాకుల అరవింద్, ఈగా సనత్ కుమార్, పోట్లూరు హేమంత్, బోడెద్దుల శీనయ్య, శీలం మణి, కత్తి పుల్లయ్య, గంధళ్ల మణి తదితరులు.

అర్ధవీడు ఎంపీటీసీగా షేక్ జిలాని ఏకగ్రీవ ఎన్నిక

గ్రామ ప్రజల మద్దతుతో ఏకగ్రీవ విజయం.. అభివృద్ధిపై ప్రజల్లో ఆశలు



అర్ధవీడు, అక్టోబర్ 27 (జన సముద్రం న్యూస్)
మార్కాపురం జిల్లా అర్ధవీడు గ్రామానికి చెందిన షేక్ జిలాని ఎంపీటీసీ స్థానానికి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. స్థానిక ఎన్నికల నేపథ్యంలో ఆయన ఏకగ్రీవ ఎన్నిక కావడం పట్ల గ్రామ ప్రజలు, నాయకులు, అభిమానులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.
గ్రామ ప్రజల ఆదరణ, మద్దతుతో ఏకగ్రీవంగా ఎన్నిక కావడం ఆయనపై ప్రజలకు ఉన్న నమ్మకానికి నిదర్శనంగా నిలుస్తోంది.



ప్రజాప్రతినిధిగా గ్రామ అభివృద్ధికి కృషి చేయడంతో పాటు ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని గ్రామస్తులు ఆకాంక్షిస్తున్నారు.
అర్ధవీడు గ్రామంలో మౌలిక సదుపాయాల అభివృద్ధి, తాగునీటి సమస్యల పరిష్కారం, రహదారుల మెరుగుదల, పారిశుధ్యం, డ్రైనేజీ వ్యవస్థ అభివృద్ధి వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించి గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపించాలని ప్రజలు ఆశిస్తున్నారు.
ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ, గ్రామ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని స్థానికులు ఆకాంక్షిస్తున్నారు. షేక్ జిలాని ఏకగ్రీవ ఎన్నిక అర్ధవీడు గ్రామ రాజకీయాల్లో ప్రాధాన్యత సంతరించుకుంది...

స్థానిక సంస్థల ఎన్నికలకు 74 మంది మైక్రో అబ్జర్వర్ల కేటాయింపు

• ఎన్నికల పరిశీలకురాలు సదా భార్గవి ఆధ్వర్యంలో రాండమైజేషన్



స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణలో భాగంగా మైక్రో అబ్జర్వర్ల కేటాయింపు ప్రక్రియను మంగళవారం నెల్లూరులో ఎన్నికల పరిశీలకురాలు సదా భార్గవి ఆధ్వర్యంలో రాండమైజేషన్ పద్ధతిలో నిర్వహించారు.
ఈ ప్రక్రియలో ఆత్మకూరు మున్సిపాలిటీ, బుచ్చిరెడ్డిపాలెం మున్సిపాలిటీ, నెల్లూరు నగరపాలక సంస్థలకు సంబంధించి మైక్రో అబ్జర్వర్ల కేటాయింపును చేపట్టారు. మూడు పట్టణ స్థానిక సంస్థలకు మొత్తం 74 మంది మైక్రో అబ్జర్వర్లు అవసరం కాగా, ఇందులో 62 మందిని ప్రధాన కేటాయింపునకు, 12 మందిని రిజర్వ్‌గా కేటాయించారు.
ఆత్మకూరు మున్సిపాలిటీకి 14 మంది, బుచ్చిరెడ్డిపాలెం మున్సిపాలిటీకి ఐదుగురు, నెల్లూరు నగరపాలక సంస్థకు 55 మంది చొప్పున మైక్రో అబ్జర్వర్లను కేటాయించారు. ఎన్నికల ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించేందుకు ఈ కేటాయింపు ప్రక్రియ చేపట్టారు.
ఈ కార్యక్రమంలో సిపిఓ లక్ష్మీ నరసింహం, ఏపీఐఐసీ జెడ్ ఎం శివకుమార్, శోభారాణి, ఎన్ఐసి సభ్యులు తదితరులు ఉన్నారు.

భీమారం పోలీస్ స్టేషన్ లో ఓపెన్ హౌస్,

• ప్రజల భద్రతే పోలీసుల ప్రథమ కర్తవ్యం-జైపూర్ సిఐ కె. నవీన్ కుమార్,



పోలీస్ అమరవీరుల వారోత్సవాలలో భాగంగా మంగళవారం రోజున భీమారం పోలీస్ స్టేషన్ లో ఓపెన్ హౌస్ నిర్వహించారు, ఓపెన్ హౌస్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జైపూర్ సిఐ కె. నవీన్ కుమార్ పాల్గొన్నారు, ఈ సందర్భంగా జైపూర్ సిఐ కె. నవీన్ కుమార్, మాట్లాడుతూ విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన పోలీసులు జ్ఞాపకార్థం ప్రతి సంవత్సరం పోలీస్ అమరవీరుల వారోత్సవాలు నిర్వహించడం జరుగుతుందని, దానిలో భాగంగా పోలీస్ శాఖ యొక్క పనితీరు, పోలీసుల విధులు, శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసుల పాత్ర, నేరాల నియంత్రణ, ప్రజల రక్షణ కోసం పోలీస్ శాఖ చేపడుతున్న చర్యల గురించి పాఠశాల విద్యార్థులకు అవగాహన కల్పించడం జరుగుతుందని, ప్రతి భారతీయ పౌరుడు చట్టాన్ని గౌరవిస్తూ ముందుకు వెళ్లాలని ఈ సందర్భంగా విద్యార్థులకు అవగాహన కల్పించారు, ఈ సందర్భంగా భీమారం ఎస్సై ఏ. రాజేందర్, మాట్లాడుతూ పోలీసులు ఉన్నదే ప్రజల కోసం అని, ప్రజల రక్షణ కోసం నిరంతరం పోలీసులు పాటుపడడం జరుగుతుందని, అన్నారు, ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

మినీ గురుకులంలో ఐదు సీట్ల భర్తీకి నోటిఫికేషన్.



పినపాక మండలశీ, ఐలాపురం గ్రామంలో ఉన్న గిరిజన సంక్షేమ శాఖ మినీ గురుకులం ఇంగ్లీష్ మీడియం బాలికల పాఠశాలలో 2026--27 విద్యా సంవత్సరానికి ఐదో తరగతిలో ఖాళీగా ఉన్న ఐదు బ్యాక్‌లాగ్ సీట్ల భర్తీకి అర్హులైన విద్యార్థినుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎం. శకుంతల తెలిపారు. భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం జిల్లాల ప్రాంతీయ సమన్వయ అధికారి (ఆర్‌సీఓ) బి. అరుణకుమారి ఆదేశాల మేరకు ఈ ప్రక్రియ చేపడుతున్నట్లు పేర్కొన్నారు.
అర్హులైన విద్యార్థినులు ఈ నెల 30వ తేదీలోపు పాఠశాలలో దరఖాస్తులు సమర్పించాలని సూచించారు. ప్రవేశాల్లో మొదటి ప్రాధాన్యత పినపాక మండల విద్యార్థినులకు, రెండో ప్రాధాన్యత ఇతర మండలాల విద్యార్థినులకు ఉంటుందని వివరించారు. దరఖాస్తుతో పాటు స్టడీ సర్టిఫికెట్, ఆధార్ కార్డు, పుట్టిన తేదీ వివరాలు, ఫోన్ నంబర్ సమర్పించాలని కోరారు. సీట్ల భర్తీ ప్రక్రియను లాటరీ పద్ధతిలో నిర్వహించనున్నట్లు తెలిపారు. ఎంపికైన విద్యార్థినులకు ఇంగ్లీష్ మీడియంలో సీబీఎస్ఈ సిలబస్ ప్రకారం విద్యాబోధన అందిస్తామని ప్రధానోపాధ్యాయురాలు వెల్లడించారు.

తక్కువ నీటితో సాగయ్యే పంటలను ఎంచుకోవాలి





నల్లగొండ జిల్లా గుండ్లపల్లి డిండి మండల కేంద్రంలోని రైతు వేదికలో వ్యవసాయ ఉత్పత్తుల ప్రాసెసింగ్‌కు సంబంధించిన ఎగుమతి అవకాశాలపై మంగళవారం రైతు నేస్తం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరైన దేవరకొండ ఏడీఏ శ్రీలక్ష్మి ఆధ్వర్యంలో రైతులకు పంటల వైవిధ్యీకరణపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఏడీఏ మాట్లాడుతూ తక్కువ నీటి వినియోగం,తక్కువ పెట్టుబడితో సాగు చేసుకోగల నువ్వులు, కుసుమలు,జొన్నలు, ఆముదాలు వంటి చిరుధాన్య పంటలను సాగు చేయాలని ఆమె రైతులకు సూచించారు.వరి సాగుకు బదులుగా ఆరుతడి పంటలను సాగు చేసుకోవడం ద్వారా నీటిని ఆదా చేయడంతో పాటు,పెట్టుబడి ఖర్చులను తగ్గించుకుని మెరుగైన లాభాలు పొందవచ్చని వివరించారు. తదనంతరం సబ్సిడీ విత్తనాలైన వేరుశనగ,పెసర లను రైతులకు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఎంఏఓ రెహనా,ఏఈఓలు,ఏపీఎం విజయ్ కుమార్,ఎస్ హెచ్ జి లు,పిఏసిఎస్ సీఈఓ బాల్ రెడ్డి,ఎఫ్‌పీఓ సీఈఓ సూర్యప్రకాశ్, సర్పంచులు,రైతులు పాల్గొన్నారు.

చావలిపాడులో ఎన్ డి ఏ కూటమి ఎన్నికల ప్రచారం!



ఏలూరు జిల్లా కైకలూరు నియోజకవర్గం అక్టోబర్ 27:
చావలిపాడు గ్రామంలో ఎంపీటీసీ అభ్యర్థి బోడాపుల లక్ష్మి
ఎన్నికల ప్రచారంలో పాల్గొని, ఎంపీటీసీ, జడ్పీటీసీ అభ్యర్థులను సైకిల్ గుర్తుపై మీ అమూల్యమైన



రెండు ఓట్లు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించిన బి కే ఎం నాని, దోనేపూడి బుజ్జి, లోకుమూడి మాజీ సర్పంచ్, తలారి రామారావు (యాదవ సంఘం మాజీ అధ్యక్షులు), తలారి రాజేష్, లోకుమూడి గ్రామ పార్టీ అధ్యక్షులు శీలి వెంకటరత్నం, బూత్ కన్వీనర్ గడిదేసి విజయ్ కుమార్, చావలిపాడు బూత్ కన్వీనర్ గూడపాటి లక్ష్మణరావు, బొమ్మనబోయిన కృష్ణబాబు, మత్తె రవి ప్రసాద్, తలారి రమేష్, తలారి మధుసూదనరావు, కండవల్లి ఆంజనేయులు, దాకారపు రాజబాబు మరియు పలువురు ఎన్డీఏ నాయకులు పాల్గొన్నారు.

RN NO. TELTEL/2014/61071
జన తెలంగాణ
తెలుగు దిన పత్రిక
బుధవారం అక్టోబర్ 28, 2026

అర్నాబ్ తుఫాన్ హెచ్చరిక నేపథ్యంలో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలి

- మత్స్యకారులు ఎవ్వరూ వేటకు వెళ్ళరాదు
- ప్రజల సహాయార్థశీ కలెక్టరేట్‌లో కంట్రోల్ రూం ఏర్పాటు
- కలెక్టరేట్ కంట్రోలు రూం నెంబర్లు : 0861 - 2331261, 79955 76699
- జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల

జిల్లాకు అర్నాబ్ తుఫాన్ హెచ్చరిక ఉన్నందున ప్రజలు, మత్స్యకారులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు.



లోతట్టు ప్రాంతాలు,తీరా ప్రాంతాల్లో నివసించే ప్రజలను అప్రమత్తం చేయాలని, అవసరమైతే సురక్షిత ప్రాంతాలకు తరలించే ముందస్తుగా ఏర్పాట్లు సిద్దం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. మత్స్యకారులు ఎవ్వరూ వేటకు వెళ్ళరాదని ఆయన సూచించారు.
నీటిపారుదల, ఆర్ డబ్ల్యూఎస్, విద్యుత్తు, ఆర్ అండ్ బి, పీఆర్, వ్యవసాయ, పశుసంవర్ధక, పంచాయతీ రాజ్, మున్సిపల్, శాఖలతో పాటు అన్ని లైన్ డిపార్ట్మెంట్లు 24/7 అప్రమత్తంగా ఉంటూ..తగు ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు.

కలెక్టరేట్‌లో కంట్రోలు రూం ఏర్పాటు

భారీ వర్షాల దృష్ట్యా ప్రజలకు అత్యవసర సేవలు అందించేందుకు కలెక్టరేట్‌లో కంట్రోలు రూంను ఏర్పాటుచేసినట్లు కలెక్టర్ తెలిపారు. వర్షాల వలన ఇబ్బందులు తలెత్తితే కంట్రోలు రూం నెంబర్లు : 0861-2331261, 79955 76699 నెంబర్ కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని ఆయన సూచించారు. కంట్రోలు రూంలో 24 గంటలు విధులు నిర్వహించేలా సిబ్బందికి ఉత్తర్వులు జారీ చేసినట్లు తెలిపారు.

అర్నాబ్ తుపాన్ ప్రభావం.. అప్రమత్తమైన యంత్రాంగం!

- మంగళవారం మధ్యాహ్నం నుంచి భారీ వర్షం ఈదురుగాలులు
- పునరావాస కేంద్రాల్లో మౌలిక వసతుల కల్పనపై అధికారుల దృష్టి

బంగాళాఖాతంలో ఏర్పడిన అర్నాబ్ తుపాన్ ప్రభావంతో సముద్ర తీర తీర ప్రాంతాల్లో అలలు అల్ల కల్లోలంగా ఎగసిపడుతున్నాయి. వాతావరణ పరిస్థితులు మారుతున్నాయి. మంగళవారం మధ్యాహ్నం నుంచి భారీ వర్షం, ఈదురుగాలులు ప్రారంభం కావడంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాల్సిన పరిస్థితి నెలకొంది. తుపాన్ ప్రభావం నేపథ్యంలో జిల్లా యంత్రాంగం ముందస్తు చర్యలపై దృష్టి సారించింది. తీర ప్రాంత ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన ఏర్పాట్లు చేపట్టేందుకు అధికారులు సిద్ధమవుతున్నారు.

తీర ప్రాంతాల్లో అప్రమత్తత

తుపాన్ ప్రభావంతో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉండటంతో తీర ప్రాంత గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు. ముఖ్యంగా బలహీనమైన ఇళ్లలో నివసించే ప్రజలు సురక్షిత ప్రాంతాలకు వెళ్లేందుకు సిద్ధంగా ఉండాలని సూచిస్తున్నారు. ఈదురుగాలుల సమయంలో చెట్ల కింద, విద్యుత్ స్తంభాల సమీపంలో ఉండకూడదని, అత్యవసరమైతే తప్ప బయటకు రావద్దని హెచ్చరిస్తున్నారు.

ముందస్తు ఏర్పాట్లపై అధికారుల దృష్టి

తుపాన్ కారణంగా ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందని అధికారులు భావిస్తున్నారు. వర్షపు నీరు నిలిచే ప్రాంతాలు,



లోతట్టు ప్రాంతాలు, బలహీనమైన ఇళ్లు ఉన్న ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించాల్సి ఉంది. అత్యవసర పరిస్థితులు తలెత్తితే వెంటనే స్పందించేలా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉంది.

పునరావాస కేంద్రాల్లో మౌలిక వసతులు

తుపాన్ ప్రభావిత ప్రాంతాల ప్రజలను అవసరమైతే సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు పునరావాస కేంద్రాలను సిద్ధం చేస్తున్నారు. ఆయా కేంద్రాల్లో తాగునీరు, విద్యుత్, మరుగుదొడ్లు, పారిశుద్ధ్యం, ఆహారం వంటి కనీస మౌలిక వసతులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాల్సి ఉంది. ముఖ్యంగా వృద్ధులు, చిన్నారులు, గర్భిణులు, అనారోగ్యంతో బాధపడుతున్న వారికి అవసరమైన సదుపాయాలు కల్పించడంపై అధికారులు దృష్టి సారించాల్సి ఉంది.

మత్స్యకారులు సముద్రంలోకి వెళ్లొద్దు

తుపాన్ హెచ్చరికల నేపథ్యంలో మత్స్యకారులు సముద్రంలో చేపల వేటకు వెళ్లకుండా అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు. సముద్రం అల్లకల్లోలంగా



ఉండే అవకాశం ఉన్నందున బీచ్‌ల వద్దకు వెళ్లడం, సముద్రంలోకి దిగడం వంటి సాహసాలు చేయకూడదని హెచ్చరిస్తున్నారు. ప్రజలు అధికారుల సూచనలు పాటిస్తూ తుపాన్ ముప్పు నుంచి సురక్షితంగా ఉండాలని కోరుతున్నారు.
తుపాన్ ప్రభావం పూర్తిగా తగ్గే వరకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, వాతావరణ పరిస్థితులపై అధికారిక సమాచారం తెలుసుకుంటూ జాగ్రత్తలు పాటించాలని అధికారులు సూచిస్తున్నారు.

ముందస్తు చర్యలు..!

జిల్లాలో తుఫాను ప్రభావంతో 200 కిలోమీటర్ల వేగంతో వీదురు గాలులు వీచే అవకాశం ఉన్నందున ప్రభుత్వ ఆదేశాల మేరకు విద్యుత్ శాఖ అధికారులు యుద్ధప్రతీ పదికన జిల్లా మొత్తం గా నూతన విద్యుత్ స్తంభాలు అందుబాటులోకి తీసుకొచ్చారు. బికర ఈదురు గాలులకి దెబ్బతిన్న స్తంభాలనం స్థానంలో ఈ నూతన స్తంభాలు ఏర్పాటు చేసే అవకాశం ఉంది.

అభ్యర్థులు విజయమే లక్ష్యంగా ప్రజలు మద్దతు పొందాలి

- భీమవరం, వీరవాసరం మండలంలోని 1 జడ్పిటిసి, 18 ఎంపిటిసి అభ్యర్థులకు 'బి - ఫారాలు' అందజేసి ఆశీర్వదించిన ఎమ్మెల్యే అంజిబాబు



భీమవరం నియోజక వర్గంలోని ప్రతి గ్రామంలో కూటమి నాయకులు, కార్యకర్తలు పోటీ చేస్తున్న అభ్యర్థులు సమన్వయంతో పనిచేసి గెలుపునకు శక్తివంచన లేకుండా కృషి చెయ్యాలని రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) అన్నారు. భీమవరం ఎమ్మెల్యే కార్యాలయంలో మంగళవారం భీమవరం, వీరవాసరం మండలంలోని 1 జడ్పిటిసి, 18 ఎంపిటిసి అభ్యర్థులకు ఎమ్మెల్యే అంజిబాబు 'బి - ఫారాలు' అందజేసి ఆశీర్వదించారు. ఎమ్మెల్యే అంజిబాబు మాట్లాడుతూ భీమవరంలో ఒక జెడ్పీటీసీ, టిడిపి తరుపున 9 మంది ఎంపీటీసీ, జనసేన 8 మంది ఎంపీటీసీ, బీజేపీ 1 ఎంపీటీసీ, టిడిపి తరుపున ఎంపిపి, వీరవాసరం మండలంలో టీడీపీ జెడ్పీటీసీ, టిడిపి తరుపున 8 ఎంపీటీసీ, జనసేన 10 ఎంపీటీసీ, బీజేపీ 1, జనసేన



తరుపున ఎంపీపీ పోటీ చేస్తున్నారని అన్నారు. పంతాలు పట్టింపులకు పోయి కూటమి పార్టీకి చెడ్డపేరు తేవద్దని హితవు పలికారు. ప్రజలతో మమేకమై వారి సమస్యలు పరిష్కారానికి ఎల్లప్పుడూ ముందుండాలని, స్థానిక సంస్థల్లో కూటమి అభ్యర్థులు గెలవడం ద్వారా గ్రామాలు అభివృద్ధి మరింత వేగవంతం అవుతుందన్నారు. అభ్యర్థులు అత్యధిక మెజార్టీతో విజయాలు సాధించి కూటమి పార్టీ జెండాలు ఎగుర వేయ్యాలని ఎమ్మెల్యే అంజిబాబు అభ్యర్థులను కోరారు.

ఆహార భద్రత చట్టం--2006 అమలుకు సమర్థవంతమైన చర్యలు,

- మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు,



జిల్లాలో ఆహార భద్రత చట్టం 2006 అమలుకు అధికారుల సమన్వయంతో సమర్థవంతమైన చర్యలు చేపట్టడం జరుగుతుందని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు అన్నారు. మంగళవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీక్షిత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని అదనపు కలెక్టర్ ఛాంబర్ నుండి ఆహార భద్రత అధికారి వాసురామ్ తో కలిసి ఆహార భద్రత, ప్రమాణాల చట్టం--2006పై నిర్వహించిన ఆన్‌లైన్ శిక్షణ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్(రెవెన్యూ) వి. రాములు, మాట్లాడుతూ ఈ శిక్షణ కార్యక్రమం ద్వారా ఆహార భద్రత చట్టంలోని నిబంధనలు, ఆహార నాణ్యత ప్రమాణాలు, ప్రజారోగ్య పరిరక్షణకు తీసుకోవాల్సిన చర్యలు, చట్ట అమలుకు సంబంధించిన అంశాలపై అవగాహన కల్పించడం జరిగిందని తెలిపారు. జిల్లాలో ఆహార భద్రత చట్టాన్ని సమర్థవంతంగా అమలు చేసేందుకు తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు.

సబ్సిడీ యంత్ర పరికరాలు సద్వినియోగం చేసుకోవాలి: ఏవో వెంకటేశ్వర్లు.



పినపాక మండల రైతులు ప్రభుత్వ సబ్సిడీపై అందించే వ్యవసాయ యంత్ర పరికరాలను సద్వినియోగం చేసుకోవాలని అగ్రికల్చర్ ఆఫీసర్ వెంకటేశ్వర్లు సూచించారు. మంగళవారం పినపాక రైతు వేదికలో సర్పంచులు, రైతులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి మాట్లాడారు. జిల్లా యూనిట్‌గా సబ్సిడీపై యంత్ర పరికరాలు అందజేస్తున్నట్లు తెలిపారు. గ్రామాల్లోని రైతులకు ఈ పథకంపై సర్పంచులు అవగాహన కల్పించాలని కోరారు. పూర్తి వివరాల కోసం స్థానిక ఏఈఓలను లేదా రైతు వేదికలో సంప్రదించాలని సూచించారు. ఈ సమావేశంలో దిశా కమిటీ అధ్యక్షులు, పొట్లపల్లి సర్పంచ్ సమ్మయ్య, పినపాక సర్పంచ్ అలివేలు, భూపాలపట్నం సర్పంచ్ స్వప్న, బయ్యారం సర్పంచ్ చందర్రావు, తోగూడెం సర్పంచ్ పూణెం వెంకటేశ్వర్లు, తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం జిల్లా నాయకులు మడివి రమేష్, గిరిజన అభ్యుదయ సంఘం జిల్లా అధ్యక్షులు గోగ్గల రామకృష్ణ , మండల అధ్యక్షులు శ్రీను, స్థానిక నాయకులు సతీష్ చారి,గంగిరెడ్డి వెంకటరెడ్డి , ప్రవీణ్, సతీష్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

తుపాను ప్రభావం నేపథ్యంలో ముందస్తు చర్యలు

40 మంది సిబ్బందితో ఎన్డిఆర్ఎఫ్ ప్రత్యేక బృందం



తుపాను ప్రభావం నేపథ్యంలో ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా ఎన్డీఆర్ఎఫ్ బృందం నరసాపురం చేరుకుంది. సుమారు 40 మంది సభ్యులతో కూడిన ఈ బృందం అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనేందుకు సిద్ధమైంది. తుపాను కారణంగా భారీ వర్షాలు, వరదలు సంభవించే అవకాశం ఉన్న నేపథ్యంలో అధికారులు అప్రమత్తమయ్యారు.
ముందస్తు చర్యల్లో భాగంగా నరసాపురం గోదావరి రేవు పరిసర ప్రాంతాలను బృంద సభ్యులు పరిశీలించారు. తుపాను ప్రభావంతో ప్రమాదకర పరిస్థితులు ఎదురైనా తక్షణమే స్పందించేలా సిబ్బందిని సిద్ధం చేశారు. వరద ముంపు ప్రాంతాల్లో ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన సహాయక చర్యలు చేపట్టేందుకు సన్నద్ధమయ్యారు.
ప్రకృతి వైపరీత్యాల సమయంలో ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించడం, వరదల్లో చిక్కుకున్న వారిని రక్షించడం, అత్యవసర సహాయక చర్యలు చేపట్టడం వంటి విధుల్లో ఎన్డీఆర్ఎఫ్ బృందాలు కీలక పాత్ర పోషిస్తాయి. ఈ నేపథ్యంలో నరసాపురం ప్రాంతంలో బృందం అందుబాటులో ఉండటం ప్రాధాన్యత సంతరించుకుంది. తుపాను పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అధికారుల సూచనలు పాటించాలని సూచిస్తున్నారు. అత్యవసర పరిస్థితులు ఎదురైతే సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని కోరుతున్నారు.

పదవి కోసం కాదు... ప్రజా సేవ కోసం - బుసనబోయిన విజయలక్ష్మి



పదవుల కోసం కాదు, ప్రజా సేవ కోసమే రాజకీయాల్లోకి వచ్చానని ద్వారకాతిరుమల మండల వైఎస్సార్సీపీ జెడ్పీటీసీ అభ్యర్థి బుసనబోయిన విజయలక్ష్మి అన్నారు.
సోమవారం మండలంలోని దొరసానిపాడు గ్రామంలో ఆమె ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రతి ఇంటికి వెళ్లి తనకు ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు.ఈ సందర్భంగా విజయలక్ష్మి మాట్లాడుతూ... "ప్రజల మధ్య ఉంటూ, ప్రజల సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేయడమే నా ప్రధాన లక్ష్యం. మన గ్రామం – మన అభివృద్ధి – మన బాధ్యత అనే నినాదంతో ముందుకు వెళ్తాను. మీ ఆదరాభిమానాలు, ఆశీస్సులు నాకు అందించాలి" అని కోరారు.గ్రామంలో మహిళలు, పెద్దలు ఆమెకు హారతులు పట్టి స్వాగతం పలికారు. ఈ ప్రచార కార్యక్రమంలో వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

లక్కిరెడ్డిపల్లి లో టిడిపి ప్రభంజనం రెపరెపలాడిన పసుపు జెండాలు



1,జడ్పిటిసి, 12,ఎంపీటీసీ స్థానాలు టిడిపి వశం

లక్కిరెడ్డిపల్లి మండల జడ్పిటిసి, ఎంపీటీసీ స్థానాలు టిడిపి కైవసం చేసుకుంది .లక్కిరెడ్డిపల్లి జడ్పిటిసిగా యనమల మదనమోహన్ ఏకగ్రీవంగా ఎంపికయ్యారు. 12 ఎంపీటీసీ స్థానాలకు గాను 12 మంది ఏకగ్రీవంగా ఎంపిక అయిన వారికి బి ఫారాలు అందజేశామని ఎన్నికల ప్రత్యేక అధికారి రెడ్డి చంద్రిక ,ఎంపీడీవో రెడ్డియ్య తెలిపారు. లక్కిరెడ్డిపల్లి మండలంలో 12 ఎంపీటీసీ స్థానాల వివరాలు లక్కిరెడ్డిపల్లి 1(కొండూరు లక్ష్మీదేవి)
లక్కిరెడ్డిపల్లి 2(వహీదాభి)
పందిళ్ళపల్లి (నిమ్మలపల్లి సుబ్బారెడ్డి)
కుర్నూతల (మండల ఈశ్వరమ్మ)
కస్తూరి రాజు గారి పల్లి (యాగంటి నీరజ) బి ఎర్రగుడి (కోటి శివకుమార్ నాయుడు)
దప్పేపల్లి (అంబా బత్తిన రమాదేవి) పాలెం గొల్లపల్లి (బీద గాని వెంకటరమణ)
మద్దిరేవుల (అన్నపల్లి జాస్మిన్)
అనంతపురం ఈడిగాపల్లి (చింతమాను విజయ నాగరాజు)
దీన్నే పాడు (శంకరపు లక్ష్మీదేవి)
అప్ప కొండయ్య గారి పల్లి (వేడుక నిర్మల)
ఎంపీటీసీ లకు ఏకగ్రీవంగా డిక్లరేషన్ పత్రాలను అందజేశారు ఈ కార్యక్రమంలో ఎస్టెగోల్కొండ శోభ మండల టిడిపి క్లస్టర్ ఇన్చార్జి శంకరపు జయరాం మాజీ ఎంపీ ఉమాపతి రెడ్డి టిడిపి సీనియర్ నేత యాగంటి పాపయ్య టిడిపి నాయకులు కార్యకర్తలుతదితరులు పాల్గొన్నారు

RN NO. TELTEL/2014/61071
జన తెలంగాణ
తెలుగు దిన పత్రిక

భూగర్భ జలాల సంరక్షణకు రైతులు ముందుకు రావాలి

●బోర్లలో నీటి మట్టం తగ్గకుండా ప్రతి రైతు నీటి సంరక్షణ పనులు చేపట్టాలి: దేవత్ పల్లి గ్రామ పంచాయతీ కార్యదర్శి పెద్దులు



నాంపల్లి మండలం దేవత్‌పల్లి గ్రామ రైతులు భూగర్భ జలాల సంరక్షణకు ప్రత్యేక శ్రద్ధ చూపాలని దేవత్‌పల్లి గ్రామ పంచాయతీ కార్యదర్శి పెద్దులు సూచించారు. భవిష్యత్తులో సాగునీటి సమస్యలు తలెత్తకుండా బోర్లలో నీటి మట్టాలు తగ్గకుండా ప్రతి రైతు నీటి సంరక్షణ పనులు చేపట్టేందుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. వ్యవసాయానికి భూగర్భ జలాలు ఎంతో కీలకమని వాటిని కాపాడుకోవడం ప్రతి రైతు బాధ్యత అని పేర్కొన్నారు.

వర్షపు నీటిని వృథా చేయకుండా సంరక్షించాలి

ప్రస్తుత పరిస్థితుల్లో వ్యవసాయానికి బోర్లపై ఆధారపడుతున్న రైతులు నీటిని పొదుపుగా వినియోగించుకోవాల్సిన అవసరం ఉందని కార్యదర్శి పెద్దులు తెలిపారు. వర్షాభావ పరిస్థితులు ఏర్పడినప్పుడు భూగర్భ జలాలపై ఒత్తిడి పెరిగి బోర్లలో నీటి మట్టం తగ్గిపోయే ప్రమాదం ఉందన్నారు.దీనివల్ల పంటల సాగుకు ఇబ్బందులు ఎదురవడమే కాకుండా రైతులు పెట్టిన పెట్టుబడులు నష్టపోయే పరిస్థితులు కూడా ఏర్పడవచ్చని వివరించారు.

వర్షం ద్వారా లభించే ప్రతి నీటి బొట్టును సద్వినియోగం చేసుకోవాలని వర్షపు నీరు వృథాగా బయటకు వెళ్లకుండా భూమిలోకి ఇంకేలా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు.గ్రామంలోని ప్రతి రైతు తన పొలంలో నీటి సంరక్షణకు అనువైన పనులు చేపడితే భూగర్భ జలాల పెంపునకు తోడ్పాటు లభిస్తుందని తెలిపారు.

పొలాల్లో నీటి సంరక్షణ పనులకు ప్రాధాన్యత ఇవ్వాలి

రైతులు తమ పొలాల్లో ఇంకుడు గుంతలు కందకాలు వర్షపు నీటిని నిల్వ చేసుకునే ఇతర నిర్మాణాలు చేపట్టాలని కార్యదర్శి పెద్దులు సూచించారు.భూమి స్వభావానికి అనుగుణంగా నీటి సంరక్షణ పనులు చేపట్టడం ద్వారా వర్షపు నీరు భూమిలోకి ఇంకేందుకు అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. నీటి సంరక్షణ పనులు చేపట్టేటప్పుడు సంబంధిత శాఖల సాంకేతిక సూచనలు పాటించాలని తెలిపారు.

అలాగే పంటలకు అవసరమైన మేరకే నీటిని వినియోగించాలని నీటిని అనవసరంగా వృథా చేయకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. నీటిని సమర్థవంతంగా వినియోగించుకోవడం వర్షపు నీటిని సంరక్షించడం భూగర్భ జలాలను పెంపొందించే చర్యలు చేపట్టడం ద్వారా వ్యవసాయానికి భరోసా కల్పించవచ్చని వివరించారు.

సమిష్టి కృషితోనే నీటి వనరుల పరిరక్షణ

భూగర్భ జలాల సంరక్షణ ఒక్కరోజులో పూర్తయ్యే పని కాదని ప్రతి సంవత్సరం నిరంతరం నీటి సంరక్షణ చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందని కార్యదర్శి పెద్దులు పేర్కొన్నారు. వ్యక్తిగతంగా ప్రతి రైతు బాధ్యత తీసుకోవడంతో పాటు గ్రామంలోని రైతులందరూ సమిష్టిగా కృషి చేయాలని కోరారు. ప్రస్తుత అవసరాలను దృష్టిలో ఉంచుకుని నీటిని వినియోగించడంతో పాటు భవిష్యత్తు తరాలకు కూడా నీటి వనరులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.గ్రామంలో నీటి సంరక్షణపై అవగాహన పెంపొందించుకోవాలని ప్రతి రైతు తన పొలంలో వర్షపు నీటిని ఒడిసిపట్టేలా చర్యలు చేపట్టాలని పిలుపునిచ్చారు.భూగర్భ జలాలను కాపాడుకోవడం ద్వారా వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేసుకోవచ్చని సాగునీటి కొరత సమస్యలను తగ్గించేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు.

నీటి సంరక్షణ మనందరి బాధ్యత

దేవత్‌పల్లి గ్రామ రైతులందరూ నీటి సంరక్షణ పనుల్లో భాగస్వాములై వర్షపు నీటిని సద్వినియోగం చేసుకోవాలని గ్రామ పంచాయతీ కార్యదర్శి పెద్దులు విజ్ఞప్తి చేశారు.నేటి నుంచే నీటి సంరక్షణకు ప్రాధాన్యత ఇస్తూ భూగర్భ జలాలను కాపాడుకోవాలని కోరారు.

నేటి నీటి సంరక్షణే రేపటి వ్యవసాయానికి భరోసా. వర్షపు నీటిని ఒడిసిపట్టండి భూగర్భ జలాలను కాపాడండి రైతు భవిష్యత్తును భద్రపరచండి

విద్యార్థులలో అభ్యాసన సామర్థ్యాలలో పెంపొందించాలి,





●మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య,

ప్రభుత్వ పాఠశాలలను విద్య అభ్యసిస్తున్న విద్యార్థులలో అభ్యాసన సామర్థ్యాలను పెంపొందించాలని మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య అన్నారు. మంగళవారం జిల్లాలోని జైపూర్ మండలం నర్వ పరిధిలో విద్య, అంగన్‌వాడీ సేవలు, పారిశుధ్యం, నీటి సంరక్షణ, గ్రామ పంచాయతీ భవన నిర్మాణం, అనధికార లేఅవుట్లకు సంబంధించిన అంశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు) పి. చంద్రయ్య మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలలో చదువుతున్న విద్యార్థుల అభ్యాసన సామర్థ్యాలను పెంపొందించాలని తెలిపారు. గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను సందర్శించి విద్యార్థులతో మాట్లాడి వారి అభ్యసన స్థాయిని, పాఠ్యాంశాలపై అవగాహనను పరీక్షించారు. విద్యార్థులకు ప్రశ్నలు వేసి వారు అర్థం చేసుకున్న అంశాలను తెలుసుకున్నారు. ఉపాధ్యాయులతో మాట్లాడి ప్రాథమిక అక్షరాస్యత, సంఖ్యా పరిజ్ఞానం కార్యక్రమం అమలు తీరు, బేస్‌లైన్ పరీక్షల ఫలితాలు, విద్యార్థుల అభ్యసన పురోగతి వివరాలు అడిగి తెలుసుకున్నారు. బోధనలో వినియోగిస్తున్న బోధనాభ్యసన సామగ్రి గురించి సమీక్షించారు. అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించి పిల్లలకు అందిస్తున్న సేవలు, పోషకాహారం పంపిణీ తీరును పరిశీలించారు. వంటగదిని సందర్శించి ఆహార తయారీ, పిల్లలకు అందిస్తున్న భోజనం వివరాలను తెలుసుకున్నారు. చిన్నారులకు నాణ్యమైన పోషకాహారం అందించడంతో పాటు, వంటగది, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని సిబ్బందికి సూచించారు. ప్రభుత్వ పాఠశాల వద్ద కమ్యూనిటీ సోక్ పిట్ నిర్మాణానికి చేపట్టిన మార్కింగ్ పనులను పరిశీలించారు. మురుగునీటి నిర్వహణకు అవసరమైన నిర్మాణాలను ప్రణాళికాబద్ధంగా చేపట్టి, గ్రామంలో పారిశుధ్యాన్ని మెరుగుపరిచేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. గ్రామంలో పారిశుధ్య నిర్వహణను పరిశీలించారు. నీటిని వృథా చేయకుండా జాగ్రత్తగా వినియోగించుకోవాలని, త్రాగునీటిని పొదుపు చేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, నీటి వృథాను నివారించేందుకు ప్రజలు సహకరించాలని తెలిపారు. గ్రామ పంచాయతీ నూతన భవనాన్ని సందర్శించి పరిపాలనకు అవసరమైన మౌలిక సదుపాయాలు, కార్యాలయ నిర్వహణకు సంబంధించిన అంశాలను పరిశీలించారు. గ్రామ పరిధిలోని అనధికార లేఅవుట్లను సందర్శించి, వివరాలను పరిశీలించి, నిబంధనలకు అనుగుణంగా తదుపరి చర్యలు తీసుకునేలా సంబంధిత అధికారులు పర్యవేక్షించాలని సూచించారు. గ్రామ పంచాయతీ పరిధిలో భూ వినియోగం, లేఅవుట్లకు సంబంధించిన నిబంధనల అమలుపై అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

తుఫాన్ హెచ్చరిక నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : తహసీల్దార్ రమేష్.



బంగాళాఖాతంలో ఏర్పడిన 'అర్నబ్' తుఫాన్ ప్రభావంతో వర్షాలు కురిసే అవకాశం ఉన్న నేపథ్యంలో పినపాక మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తహసీల్దార్ రమేష్ సూచించారు. మంగళవారం పినపాక తహసీల్దార్ కార్యాలయంలో అత్యవసర సమావేశం నిర్వహించి, తుఫాన్ ప్రభావం, తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలపై అధికారులకు పలు సూచనలు చేశారు.భారత వాతావరణ శాఖ సమాచారం ప్రకారం అక్టోబర్ 28న బాపట్ల--విశాఖపట్నం మధ్య తుఫాన్ తీరం దాటే అవకాశం ఉందని, దీని ప్రభావంతో తెలంగాణలోనూ వర్షాలు కురిసే అవకాశముందని తెలిపారు. ప్రజలు అత్యవసరమైతే తప్ప ఇళ్ల నుంచి బయటకు రావద్దని హెచ్చరించారు. విద్యుత్ స్తంభాలు, తెగిపడిన విద్యుత్ తీగలు, నేలకొరిగే ప్రమాదం ఉన్న చెట్లకు దూరంగా ఉండాలని సూచించారు. తుఫాన్ ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకుని రైతులు తమ పంటల విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, వాతావరణ పరిస్థితులను గమనిస్తూ అధికారులు జారీ చేసే సూచనలను పాటించాలని కోరారు. అత్యవసర పరిస్థితులు ఎదురైనా వెంటనే సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని తెలిపారు.తుఫాన్ నేపథ్యంలో అధికారులకు ఇప్పటివరకు మంజూరైన సెలవులను పూర్తిస్థాయిలో రద్దు చేస్తున్నట్లు తహసీల్దార్ ప్రకటించారు. అన్ని శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండాలని, ప్రజలకు అందుబాటులో ఉంటూ పరిస్థితులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని ఆదేశించారు. తుఫాన్ ప్రభావం తగ్గే వరకు విధుల్లో నిర్లక్ష్యం వహించకుండా ప్రజలకు అవసరమైన సేవలు అందించాలని స్పష్టం చేశారు.

ప్రజలు అత్యవసర పరిస్థితుల్లో తహసీల్దార్ కార్యాలయాన్ని 93929 19735 నంబర్‌లో సంప్రదించాలని కోరారు.తుఫాన్ ప్రభావం పూర్తిగా తగ్గే వరకు ప్రజలు, అధికారులు సమన్వయంతో వ్యవహరించి అప్రమత్తంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు.

జైపూర్ పోలీస్ స్టేషన్ లో ఓపెన్ హౌస్,





●విద్యార్థులకు పోలీసు శాఖ విధులపై అవగాహన,

పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని జైపూర్ పోలీస్ స్టేషన్‌లో మంగళవారం రోజున పాఠశాల విద్యార్థుల కోసం ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఈ సందర్భంగా విద్యార్థులు పోలీస్ స్టేషన్‌ను సందర్శించి పోలీసుల విధులు, స్టేషన్ నిర్వహణ, శాంతిభద్రతల పరిరక్షణ కోసం పోలీసులు చేపట్టే చర్యలపై అవగాహన పొందారు. జైపూర్ ఎస్సై ఎల్. భూమేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పోలీస్ స్టేషన్‌లోని రిసెప్షన్ డెస్క్, మహిళా హెల్ప్ డెస్క్, కేసుల నమోదు విధానం, లాకప్ గదుల నిర్వహణ తదితర అంశాలను విద్యార్థులకు వివరించారు.

మహిళలు, బాలబాలికల భద్రత కోసం ఏర్పాటు చేసిన మహిళా హెల్ప్ డెస్క్ ప్రాధాన్యతను వివరించడంతో పాటు, అత్యవసర పరిస్థితుల్లో డయల్ 112 మరియు సైబర్ నేరాల బారిన పడినప్పుడు 1930కు ఫిర్యాదు చేయాలని విద్యార్థులకు అవగాహన కల్పించారు.

దేశ రక్షణ, ప్రజల భద్రత కోసం ప్రాణత్యాగం చేసిన పోలీసు అమరవీరుల సేవలను స్మరించుకోవాలని ఈ సందర్భంగా విద్యార్థులకు సూచించారు. చిన్నతనం నుంచే చట్టాల పట్ల గౌరవం, క్రమశిక్షణ, సామాజిక బాధ్యతను అలవర్చుకుని బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదగాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులకు పోలీసు వ్యవస్థ, పోలీసుల విధులు మరియు ప్రజల భద్రతలో పోలీసుల పాత్రపై అవగాహన పెరగడంతో పాటు పోలీసు శాఖపై నమ్మకం, గౌరవం మరింత పెరుగుతుందని జైపూర్ ఎస్సై ఎల్. భూమేష్ తెలిపారు.

ఈ కార్యక్రమంలో పోలీస్ స్టేషన్ సిబ్బంది, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఒంటిమిట్ట 3 ఎంపీటీసీ స్థానాలు టిడిపికి ఏకగ్రీవం





ఒంటిమిట్ట మండలంలో ప్రతిష్టాత్మంగా జరగనున్న ఎంపీటీసీ స్థానాలకు మంగళవారం తెలుగుదేశం పార్టీకి 3 ముగ్గురు అభ్యర్థులు ఏకగ్రీవంతో తొలి బోణి చేసింది.. ఒంటిమిట్ట ఎంపీటీసీ స్థానానికి ఎంపీపీ అభ్యర్థి తెలుగుదేశం పార్టీ నాయకుడు ఎలక్ట్రికల్ క్లాస్1 కాంట్రాక్టర్ ఎస్ వి రమణ నరవకాటపల్లె ఎంపీటీసీ స్థానానికి ఒంటిమిట్ట చిన్న సుబ్బరాయుడు పేన్న పేరూరు ఎంపీటీసీ స్థానానికి అన్నిక రాజేశ్వరి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఒంటిమిట్ట ఎంపీటీసీ స్థానాలకు టిడిపి వైసిపి జనసేన స్వతంత్ర అభ్యర్థులు కలిపి 40 నామినేషన్లు దాఖలు చేశారు. ఉదయం నుంచి తెలుగుదేశం పార్టీ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాజీ పద్ధతిలో ఏకగ్రీవం కోసం చర్చలు జరిపారు. టిడిపికి ఏడు స్థానాలు వైసిపికి రెండు స్థానాలు ఇవ్వాలని ప్రతిపాదన జరిగాయి. కానీ చర్చలు విఫలం కావడంతో ఐదు స్థానాలకు వైసీపీ అభ్యర్థులు పోటీలో పిలిచారు కాగా కొత్త మాధవరం ఎంపిటిసి స్థానానికి ఆలూరు వెంకటసుబ్బయ్య కె.వి.ప్రసాద్ కు టిడిపి బి ఫారాలు ఇవ్వడంతో సాయంత్రం వరకు ఎవరికీ బీఫారాలు అధిష్టానం అందిస్తుందని ఉత్కంఠ నెలకొంది. చివరకు రాజంపేట టిడిపి ఇన్చార్జి జగన్మోహన్ రాజు రంగ ప్రవేశం చేసి ఆలూరు వెంకటసుబ్బయ్య కే బి ఫారం ఇస్తున్నట్లు ప్రకటించారు .దీంతో కొత్త మాధవరం ఎంపిటిసి స్థానం ఉత్కంఠకు తెరపడింది. ఏకగ్రీవాల దృవపత్రాల కార్యక్రమంలో టిడిపి నాయకులు శ్రీనివాసరాజు గజ్జల నరసింహారెడ్డి ముద్దుకృష్ణారెడ్డి నల్లగొండ వెంకటసుబ్బారెడ్డి బొబ్బిలి రాయుడు నామాల వెంకటయ్య ఎంపీటీసీ సుంకేసుల భాష వెంకట రెడ్డి పొట్టి రాజారెడ్డి తదితరులు పాల్గొన్నారు

నీటి లభ్యతను బట్టి పంటలు సాగు చేయాలి

●వేసంగిలో వరికి బదులుగా చిరుధాన్యాలు

●ఆయిల్‌పామ్ సాగుపై రైతులకు అవగాహన



హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం సూరారం గ్రామంలో రైతులకు ఆరుతడి పంటల సాగుపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మండల ఏఈఓ జక్కుల బాబు, ఆయిల్‌ఫెడ్ ఫీల్డ్ ఆఫీసర్ ప్రభావతి మాట్లాడుతూ.. భూగర్భ జలాలు తగ్గుతున్న నేపథ్యంలో వచ్చే వేసంగి సీజన్‌లో నీటి లభ్యతను బట్టి పంటలు సాగు చేయాలని సూచించారు.నీటి వనరులను దృష్టిలో ఉంచుకొని వరి సాగుకు బదులుగా తక్కువ నీటితో పండే చిరుధాన్యాల పంటలను ఎంచుకోవాలని తెలిపారు.రైతులు నీటిని పొదుపుగా వినియోగించాలని, అవసరాన్ని బట్టి స్ప్రింక్లర్లు, డ్రిప్ పద్ధతులను అవలంబించాలని సూచించారు.ప్రభుత్వం అందించే సబ్సిడీ పథకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.అనుకూలమైన భూములు, నీటి వసతి ఉన్న రైతులు ఆయిల్‌పామ్ తోటల సాగుపై దృష్టి సారించాలని, దీర్ఘకాలికంగా ఆదాయం పొందేందుకు అవకాశం ఉంటుందని వివరించారు.ఈ కార్యక్రమంలో ఏఈఓ జక్కుల బాబు, ఆయిల్‌ఫెడ్ ఫీల్డ్ ఆఫీసర్ ప్రభావతి, ఎండీ మహమ్మద్ జాఫర్, తంగిళ్ల సురేష్‌తో పాటు పలువురు రైతులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

28వ వార్డు స్వతంత్ర అభ్యర్థి బొడ్డు చిన్న నరసింహారావు ప్రచారానికి విశేష స్పందన





మాచర్ల పట్టణంలోని 28వ వార్డులో మున్సిపల్ ఎన్నికల ప్రచారం ముమ్మరంగా సాగుతోంది. వార్డు స్వతంత్ర అభ్యర్థి, కాంగ్రెస్ పార్టీ సానుభూతిపరుడు అయిన బొడ్డు చిన్న నరసింహారావు తన మద్దతుదారులతో కలిసి వార్డులో జోరుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ప్రతి ఇంటికీ వెళ్తూ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. నవంబర్ 1వ తేదీన జరిగే ఎన్నికల్లో తన ఎన్నికల గుర్తు అయిన 'బీరువా' పై ఓటు వేసి, అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన ఓటర్లను అభ్యర్థించారు. వార్డు సమగ్ర అభివృద్ధికి, ప్రజా సమస్యల పరిష్కారానికి తాను ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ ప్రచార కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ.. నిగర్వి, ప్రజా సేవకుడైన బొడ్డు చిన్న నరసింహారావును భారీ మెజార్టీతో గెలిపించుకోవాల్సిన బాధ్యత వార్డు ప్రజలపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ నాయకులు ఆరే చెన్నయ్య, అంకిరెడ్డిలతో పాటు పలువురు స్థానిక నాయకులు, కార్యకర్తలు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని చిన్న నరసింహారావుకు ఘనస్వాగతం పలికారు. ప్రచారంలో భాగంగా వార్డు ప్రజల నుంచి అభ్యర్థికి విశేష స్పందన లభించింది.

అధికారులకు భీఫారం అందజేసిన టీడీపీ నాయకులు, కార్యకర్తలు





మాచర్ల నియోజకవర్గం కారంపూడి మండలం కేంద్రం లోని ఎంపీడీవో కార్యాలయం లో ఎన్నికల అధికారికి బీ ఫారం ఎంపీటీసీ అభ్యర్థులు అందజేశారు. మీ ఫారం అందజేసిన వారిలో పంగులూరు అంజయ్య, కటికల బాలకృష్ణ, చప్పిడి రాము, తండా మస్తాన్ జానీ పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

తిరుమలంపాలెం-1 ఎంపీటీసీగా హేమలత ఏకగ్రీవం



ద్వారకాతిరుమల మండలం తిరుమలంపాలెం-1 ఎంపీటీసీ స్థానానికి వడ్లమూడి హేమలత ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మండల ఎన్నికల అధికారి నిర్మల జ్యోతి ఆమెకు ఎన్నికల ధ్రువీకరణ పత్రాన్ని అందజేశారు.కార్యక్రమంలో రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్, మండల తెదేపా అధ్యక్షుడు లంకా సత్యనారాయణ, సీనియర్ నాయకులు పాకలపాటి గాంధీ, ద్వారకాతిరుమల సొసైటీ చైర్మన్ పోలిన శ్రీనివాసరావు, రాజమండ్రి పార్లమెంట్ అధికార ప్రతినిధి, మాజీ ఎంపీపీ ఏపూరి దాలయ్య, తిరుమలంపాలెం సొసైటీ చైర్మన్ మాసిరెడ్డి హరిబాబు, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి మట్టపర్తి రూపేష్ కుమార్, నాయకులు నాదెళ్ల వేణు, బోట్ల సాయి తదితరులు పాల్గొన్నారు.

RNI NO. TELTEL/2014/61071
జన తెలంగాణ
తెలుగు దిన పత్రిక
బుధవారం అక్టోబర్ 28, 2026



ఆ సమయంలో అతడే అండగా నిలిచాడు: జాన్వీ కపూర్

బాలీవుడ్ నటి జాన్వీ కపూర్ శిఖర్ పహారియా గురించి ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. తన తల్లి, దివంగత నటి శ్రీదేవి) చనిపోయినప్పుడు శిఖర్ తనకు ఎలా అండగా నిలిచాడో వివరించారు. 'కాఫీ విత్ కరణ్' (సీజన్-9) తాజా ఎపిసోడ్‌లో నటుడు వరుణ్ ధావన్‌తో కలిసి జాన్వీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె పలు ఆసక్తికర విషయాలను వెల్లడించారు.



"శిఖర్ అప్పుడు లండన్‌లో చదువుకుంటున్నాడు. అమ్మ చనిపోయారని తెలియగానే తన సెమిస్టర్‌ను మధ్యలోనే వదిలేసి ముంబయికి వచ్చేశాడు. నిజానికి తను టౌన్‌లో వాళ్ల నాన్న దగ్గర ఉండాలి. కానీ, నాకు ఏ అవసరం వచ్చినా వెంటనే అందుబాటులో ఉండాలనే ఉద్దేశంతో జుహులోని తన స్నేహితుడి ఇంటికి షిఫ్ట్ అయ్యి, నెలరోజులు అక్కడే ఉన్నాడు. ఈ విషయం నాకు చాలా రోజుల తర్వాత తెలిసింది" అని జాన్వీ గుర్తు చేసుకున్నారు.జాన్వీ, శిఖర్ పహారియా రిలేషన్‌షిప్‌లో ఉన్నారంటూ కొంతకాలంగా వదంతులు వస్తున్నాయి. ఈ విషయాన్ని వారు బహిరంగంగా ప్రకటించకపోయినా.. పలు ఇంటర్వ్యూల్లో శిఖర్ గురించి జాన్వీ ఓపెన్‌గానే చెబుతున్నారు. ఇటీవల రాజ్ షమానీ పాడ్‌కాస్ట్‌లో మాట్లాడుతూ.. "ప్రేమ అనేది ఎంతో సురక్షితమైన భావన. నాలో ఉన్న నిస్సహాయతను దూరం చేసింది శిఖర్ ప్రేమే. అతని దగ్గర నేను ఓ చిన్నపిల్లలా ప్రవర్తించగలను. నన్ను ఎవరూ జడ్జ్ చేయరనే స్వేచ్ఛ అక్కడ ఉంటుంది" అని ఆమె అన్నారు. అలాగే, మరో ఇంటర్వ్యూలో.. "నాకు 15-16 ఏళ్ల వయసున్నప్పటి నుంచే శిఖర్ నా జీవితంలో ఉన్నాడు. మేమిద్దరం ఒకరికొకరం తోడుగా ఉంటూ కలిసే పెరిగాం. నా కలలనే తన కలలుగా భావిస్తాడు" అని జాన్వీ తెలిపారు.

'వృషకర్మ' ప్రపంచం

నాగచైతన్య కథానాయకుడిగా కార్తీక్ దండు దర్శకత్వంలో తెరకెక్కుతున్న చిత్రం 'వృషకర్మ'. మీనాక్షి చౌదరి కథానాయిక. సుకుమార్ రైటింగ్స్‌తో కలిసి శ్రీ వెంకటేశ్వర సినీ చిత్ర పతాకంపై బి.వి.ఎస్.ఎన్.ప్రసాద్ నిర్మిస్తున్నారు. డిసెంబరు 4న ప్రేక్షకుల ముందుకొస్తోంది. భారీ అంచనాలున్న ఈ సినిమాని ప్రముఖ నిర్మాత దిల్‌రాజుకి చెందిన శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ సంస్థ ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాల్లో విడుదల చేస్తోంది.మైథలాజికల్ థ్రిల్లర్‌గా భారీ హంగులతో రూపొందుతున్న చిత్రమిది. ఇప్పటికే ప్రచార కార్యక్రమాలు ఊపందుకున్నాయి. ఇదివరకెన్నడూ చూడని ఓ ప్రపంచాన్ని ఈ సినిమాలో చూస్తారని సినీ వర్గాలు చెబుతున్నాయి. స్పర్శ్ శ్రీవాస్తవ, జయరామ్, బేబి కియారా తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి సంగీతం: అజనీష్ బి.లోక్‌నాథ్, ఛాయాగ్రహణం: రాగుల్ డి.హెరియన్, ప్రొడక్షన్ డిజైన్: శ్రీనాగేంద్ర తంగాల.

ఈ విషయంలో మార్పు మొదలైంది!

'ఏష నాగుల కట్ట మీద..' అంటూ ఇటీవలే థియేటర్లలో తన స్టెప్పులతో ఉర్రూతలూగించిన కథానాయిక కీర్తి సురేశ్.. ఇప్పుడు లేడీ డాన్‌గా తనలోని మరో కోణాన్ని సినీప్రియులకు పరిచయం చేయడానికి సన్నద్ధమవుతున్నారు. ఆమె, రాధికా ఆప్టే ప్రధాన పాత్రల్లో నటించిన సిరీస్ 'అక్క'. కల్పిత నగరంలోని మాతృస్వామ్య సమాజ నేపథ్యంలో సాగే ఈ సిరీస్ ఈ నెల 30న రాబోతుంది. ఈ నేపథ్యంలోనే ఓ కార్యక్రమంలో పాల్గొన్న కీర్తి మాట్లాడుతూ.. "మహిళా ప్రాధాన్య పాత్రలతో కూడిన యాక్షన్, గ్యాంగ్‌స్టర్ చిత్రాలు వెండితెరపై చాలా తక్కువగా వస్తుంటాయి. నిజ జీవితంలో కూడా మనకు పురుష గ్యాంగ్‌స్టర్ల గురించే ఎక్కువ తెలుసు. వారి కథలు వింటూనే పెరిగాం. బహుశా అందుకనే ఇలాంటి పరిస్థితి ఏర్పడింది. అయితే మహిళా ప్రధానాంశాలతో కూడిన కథనాలపై నమ్మకం లేని చిత్రనిర్మాతలూ ఉన్నారు. వారు కూడా లేడీ ఓరియెంటెడ్ సినిమాల కొరతకు ఒక కారణం. గ్యాంగ్‌స్టర్, పూర్తిస్థాయి యాక్షన్ కథను ఒక నటి సమర్థవంతంగా చేయగలదని ప్రతి దర్శకుడూ నమ్మకపోవచ్చు. కానీ ఇప్పుడా పరిస్థితులు కనిపించట్లేదు. కథ బాగుంటే చాలు.. నటీమణులతో సంబంధం లేకుండా ప్రేక్షకులు ఆదరిస్తున్నారు. అందుకే నాయికా ప్రాధాన్య చిత్రాల విషయంలో మార్పు మొదలైందని అనుకుంటున్నా" అని చెప్పుకొచ్చారు.



ముందు అంటారు.. తర్వాత క్షమాపణలు చెబుతారు: రామాయణ ట్రోల్స్‌పై రెహమన్



'రామాయణ' సినిమాలోని పాటలపై వస్తోన్న విమర్శలపై సంగీత దర్శకుడు ఏఆర్ రెహమాన్ స్పందించారు. మొదట విమర్శించిన వారే.. ఆ తర్వాత తమ అభిప్రాయాన్ని మార్చుకుని క్షమాపణలు చెబుతున్నారని అన్నారు. విమర్శలను పట్టించుకోనని.. తన పనిని నిజాయతీగా చేయడంపైనే దృష్టి పెడతానని స్పష్టం చేశారు. ముఖ్యంగా 'రావణ తాండవ్', 'రంగులు రంగులే' పాటలపై చర్చ జరుగుతోన్న నేపథ్యంలో రెహమాన్ ఈ వ్యాఖ్యలు చేశారు. సినిమాకు సంగీతం అందించే క్రమంలో తాము ఎంత కష్టపడుతున్నామో రెహమాన్ వివరించారు. "మేము చాలా పని చేస్తాం. ట్యూన్స్‌లో పదేపదే మార్పులు చేస్తుంటాం. ఇవన్నీ పూర్తయ్యేసరికి ఇతరుల కామెంట్లను చూడటానికి కూడా శక్తి మిగలదు. ఒక పాటను ఎన్నోసార్లు విని, సంతృప్తి చెందిన తర్వాతే విడుదల చేస్తాం. నిన్న విమర్శించిన వాళ్లే.. ఈ రోజు క్షమాపణలు చెబుతారని మా అబ్బాయి నాతో అంటుంటాడు. నేను మాత్రం నా పని నిజాయతీగా చేశాను.. ప్రజలు దాన్ని ఆదరిస్తారని ఆశిస్తాను" అని రెహమాన్ పేర్కొన్నారు.తన సంగీతంపై ప్రేక్షకుల అంచనాలపై కూడా రెహమాన్ మాట్లాడారు. కెరీర్ ప్రారంభంలో చేసిన పాటలనే మళ్లీ చేయాలంటూ కొందరు కోరుతుంటారని.. ఒకే తరహా సంగీతానికి పరిమితం కావడం తనకు ఇష్టం లేదని చెప్పారు. రెహమన్ స్వరకల్పనలో... నితేశ్ తివారీ దర్శకుడిగా రూపొందిన చిత్రం 'రామాయణ' . శ్రీరాముడి పాత్రలో రణ్‌బీర్ కపూర్, సీతమ్మగా సాయిపల్లవి నటించారు. తొలి భాగం నవంబరు 5న ప్రేక్షకుల ముందుకు రానుంది.

కమెడియన్ రామచంద్రకు అండగా నటుడు అయినాబత్తిన దశరధ

మానవత్వాన్ని చాటుకున్న దశరధ.. 'కిల్లర్' సినిమా విజయానికి రామచంద్ర శుభాకాంక్షలు

జనత తెలంగాణ సినిమా



తెలుగు సినీ పరిశ్రమలో నటుడిగా తనదైన గుర్తింపు సంపాదించుకుంటున్న అయినబత్తిన దశరధ మరోసారి తన మంచి మనసును చాటుకున్నారు. 'వెంకీ' సినిమా ద్వారా ప్రేక్షకులకు సుపరిచితమైన కమెడియన్ రామచంద్ర అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకున్న దశరధ, ఆయనను పరామర్శించి ఆర్థిక సహాయం అందించారు.

బ్రెయిన్ ట్యూమర్, పక్షవాతం సమస్యలతో బాధపడుతూ చికిత్స పొందుతున్న రామచంద్రకు దశరధ ధైర్యం చెప్పారు. తోటి కళాకారుడి కష్టాన్ని అర్థం చేసుకుని, తన వంతు సహాయం అందించడం ద్వారా మానవత్వమే నిజమైన గొప్పతనమని చాటుకున్నారు.

ఈ సందర్భంగా దశరధ మాట్లాడుతూ.. సినీ పరిశ్రమలోని హీరోలు, హీరోయిన్లు, నటీనటులు, సాంకేతిక నిపుణులు, ఇతర కళాకారులంతా ఒక కుటుంబంలా ముందుకొచ్చి రామచంద్రకు అండగా నిలవాలని విజ్ఞప్తి చేశారు. ఆయన చికిత్సకు మరింత సహాయం అందించే దిశగా ఈ విషయాన్ని తెలుగు ఫిల్మ్ ఛాంబర్ అధ్యక్షుడు దిల్ రాజు గారి దృష్టికి తీసుకెళ్లేందుకు తన వంతు ప్రయత్నం చేస్తానని తెలిపారు.

దశరధ చూపిన మానవత్వానికి రామచంద్ర కృతజ్ఞతలు తెలియజేస్తూ, ఆయన చేస్తున్న సేవలను అభినందించారు. అలాగే నటుడిగా దశరధ వెండితెర ప్రయాణం విజయవంతం కావాలని ఆకాంక్షిస్తూ, అక్టోబర్ 30న విడుదల కానున్న 'కిల్లర్' సినిమా ఘనవిజయం సాధించాలని మనస్ఫూర్తిగా శుభాకాంక్షలు తెలిపారు.

ప్రస్తుతం 'కిల్లర్' సినిమాలో నటిస్తూ, లైన్ ప్రొడ్యూసర్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్న దశరధ, మరోవైపు ౨౦౨౫ డిజిటల్ మీడియా ఎంటర్‌టైన్‌మెంట్ క్రియేటివ్ హెడ్‌గా కొనసాగుతున్నారు.

కష్టాల్లో ఉన్న తోటి కళాకారులకు అండగా నిలవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని దశరధ పేర్కొన్నారు. సినీ పరిశ్రమలో పరస్పర సహకారం, సానుభూతి, ఐక్యత మరింత పెరగాలని, రామచంద్ర త్వరగా కోలుకునేందుకు తెలుగు సినీ కుటుంబం తమ వంతు సహకారం అందించాలని ఆయన కోరారు.

మానవత్వంతో చేసే చిన్న సహాయం కూడా ఒకరి జీవితంలో కొత్త ఆశను నింపగలదు. రామచంద్ర త్వరగా కోలుకుని ఆరోగ్యంగా తిరిగి రావాలని, ఆయనకు అవసరమైన చికిత్సా సహాయం అందాలని ఆకాంక్షిద్దాం.

అయినాబత్తిన దశరధ (×చీూదీూఽ×చీూ ణూూూ=ూణనూ) నటుడు । లైన్ ప్రొడ్యూసర్ -- ఖ×ూజు= । క్రియేటివ్ హెడ్ -- ౨౦౨౫ డిజిటల్ మీడియా ఎంటర్‌టైన్‌మెంట్

అందుకే 'వారణాసి' గ్లింప్స్ రిలీజ్ చేశాం: రాజమౌళి



మహేశ్‌బాబు హీరోగా, రాజమౌళి తెరకెక్కిస్తోన్న చిత్రం 'వారణాసి' . ఈ చిత్రంపై అంచనాలు రోజురోజుకూ పెరుగుతున్నాయి. తాజాగా ఈ సినిమా కథ గురించి రాజమౌళి ఆసక్తికర విషయాలను వెల్లడించారు. ఇటీవల బ్రెజిల్ వెళ్లిన ఆయన .. అక్కడి యూట్యూబ్ ఛానల్‌కు ఇంటర్వ్యూ ఇచ్చారు."కొన్నిసార్లు సినిమా గురించి చెప్పడానికి నేను ఇష్టపడను. ఎందుకంటే, మాటలు సినిమా విస్తృతిని, దాని స్థాయిని పూర్తిగా వివరించలేవు. అందుకే 'వారణాసి' ఎలా ఉండబోతోందో చూపించడానికి గతేడాది ఒక గ్లింప్స్‌ను విడుదల చేశాం. కథ గురించి ఎక్కువ వివరాలు చెప్పకుండా, ప్రేక్షకులు ఈ సినిమాలో ఎలాంటి ప్రపంచాలను చూడబోతున్నారు, ఎలాంటి అనుభూతిని పొందబోతున్నారు.. అనేది ఆ వీడియో ద్వారా చూపించాం" అని రాజమౌళి వివరించారు.'వారణాసి'ని కేవలం టైమ్ ట్రావెల్ కథగా మాత్రమే చూడకూడదని రాజమౌళి తన మాటలతో స్పష్టం చేశారు. "ఇది వివిధ ప్రపంచాల నుంచి సాగే ఒక సాహసయాత్ర. అంటార్కిటికా నుంచి ఆఫ్రికా వరకు, అక్కడి నుంచి వారణాసి నగరం వరకు ప్రయాణం సాగుతుంది. విభిన్న కాలమానాల్లోకి వెళ్తుంది. పురాణాల కాలంలోకి కూడా తీసుకెళ్తుంది. అక్కడ మీకు భారీ ఆకారాలు కలిగిన జీవులు, దేవుళ్లు, ఇలాంటి ఎన్నో అంశాలు కనిపిస్తాయి. అయితే, ఈ మొత్తం కథను నడిపించేది తండ్రీకొడుకుల మధ్య ఉండే భావోద్వేగం, ఇద్దరి మధ్య ప్రేమ. ఈ భావోద్వేగాలే మొత్తం సాహసయాత్రను ముందుకు నడిపిస్తాయి" అని రాజమౌళి పేర్కొన్నారు. ఇక ఈ సినిమాలో మహేశ్‌బాబు 'రుద్ర' పాత్రలో కనిపించనున్నారు. ప్రియాంక 'మందాకిని'గా, పృథ్వీరాజ్ సుకుమారన్ 'కుంభ' అనే ప్రతినాయకుడి పాత్రలో నటిస్తున్నారు. ఆర్ఆర్ఆర్ తర్వాత రాజమౌళి నుంచి వస్తోన్న చిత్రం కావడంతో ఆయన ఎలాంటి ప్రపంచాన్ని సృష్టించారో తెలుసుకోవడానికి ప్రేక్షకులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

Published at H.NO. 1-107/3, PALAKURTHIVILLAGE, RAMAGUNDAM DIST, KARIMNAGAR TELANGANA Editor: R. CHAITANYA, RNI NO. TELTEL/2014/61071 Cell: 9701676775